




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి వికారాబాద్ మేడ్చల్

శనివారం 14 జూన్ 2025 పేజీలు 10


ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న

# ప్రైవేట్ పాఠశాలలపై చర్యలేవి?

▶▶ పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్‌ల పేరుతో భారీ దోపిడి ▶▶ క్రీడా ప్రాంగణాలు లేకుండానే పాఠశాలల నిర్వహణ. ఇంటర్నేషనల్ పాఠశాలల పేరుతో లక్షల్లో ఫీజులు వసూలు ఇరుకు గదులలో విద్యాబోధనలు అందిస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ▶▶ తనిఖీలు చేసి నియంత్రించవలసిన అధికారులకు భారీగా పాఠశాలల యాజమాన్యం ముడుపులు ఇవ్వడంతో చూసి చూడనట్టు వదిలేస్తున్నారని తల్లిదండ్రుల ఆరోపణ







గండిపేట్ మేజర్ న్యూస్ (జూన్ 12)గండిపేట్ మండలంలో ప్రైవేటు పాఠశాలల అక్రమాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి విద్యార్థుల తల్లిదండ్రులు లబో దిబోమంటున్నారు. పాఠశాలలు ప్రారంభమయ్యాయి అంటే చాలు తమ గుండెనొప్పి వచ్చినంత పని అవుతుందని. లక్షల రూపాయలు అప్పులు తెచ్చి తమ పిల్లల కు చదువు కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. మిగతా 2లో

## అండగా నేనుంటా... ప్రశ్నించడం మానకండి

– ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్ రెడ్డి



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (జూన్ 13): పాలమూరు ఉమ్మడి జిల్లాతో పాటు షాద్‌నగర్ నియోజరవర్గ ప్రజలకు నిరంతరం అండగా నిలుస్తానని, గ్రామాలలో బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు ఎలాంటి అబద్రతా భావానికి లోనుకాకుండా దైర్యంగా ప్రభుత్వ ప్రజావ్యతిరేఖ విదానాలపై పోరాడాలని ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని ఎమ్మె ల్సీ కార్యాలయంలో లబ్దిదారులకు స్థానిక నాయకులతో కలిసి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ ప్రభుత్వం అధిదకారంలో ఉన్నా సీఎంఆర్ఎఫ్ అనేది నిరుపేదలకు అందాల్సిందేనన్నారు. సీఎంఆర్ఎఫ్ పథకం నిరుపేదలకు అండగా నిలుస్తుందన్నారు. రాజకీయాలకు అతీతంగా సీఎంఆర్ఎఫ్‌ను లబ్దిదారులకు అందేలా చూస్తున్నామని తెలిపారు. గ్రామాలలో బీఆర్ఎస్ కార్య కర్తలు ప్రజావ్యతిరేఖ ప్రభుత్వ విదానాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ పథకాలు నిజమైన లబ్దిదారులకు కాకుండా అనర్హులకు అందుతున్నట్లు గుర్తిస్తే వెంటనే ప్రశ్నించి అడ్డుకోవాలని సూచించారు. ప్రతి బీఆర్ఎస్ కార్యకర్త, నాయకుడి కి అండగా నిలుస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఫరూఖ్‌నగర్ మాజీ వైఎస్ ఎంపిపి మౌనిక హరికృష్ణగౌడ్, బీఆర్ఎస్ నాయకులు రామకృష్ణ, పాపిరెడ్డిగూడ మాజీ సర్పంచ్ తాండ్ర విష్ణువర్ధన్ రె డ్డి, జిల్లేడు మాజీ సర్పంచ్ బాబురావు, మహదేవ్‌పూర్ రవీందర్ రెడ్డి, అప్పారెడ్డిగూడ మాజీ సర్పంచ్ నర్సింలు, మాజీ సర్పంచ్‌లు జనార్దన్ గౌడ్, వెంకటేశ్, దర్గా రాంచంద్రయ్య, మాజీ డిప్యూటి సర్పంచ్‌లు నర్సింలుగౌడ్, ప్రవీణ్ రెడ్డి, నాయకులు మహేశ్వర్, రవీందర్ గౌడ్, శేఖర్, రమేశ్, రవి, హరినాయక్,నర్సింలు, శ్రీశైలం, నవీన్, శ్రీను, చంద్రయ్య, చెన్నయ్య, పెరుమాళ్ రెడ్డి, బాలరాజు, సత్యం పాల్గొన్నారు.

## కుల్కచర్ల పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ నారాయణరెడ్డి

-పలు రికార్డుల పరిశీలన -క్రైమ్ రేటును తగ్గించేందుకు కృషి అవసరం -ప్రధాన కూడలిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించాలి -సాయంత్రం వేళల్లో రోడ్డుపై పెట్రోలింగ్‌లు నిర్వహించాలి -అక్రమ రవాణాలను అరికట్టాలి




వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (జూన్ 13): వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి కుల్కచర్ల మండల పోలీస్ స్టేషన్ ను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మిగతా 2లో

భూ సమస్యలను సాధ్యమైనంత వరకు

## రెవెన్యూ సదస్సులోనే పరిష్కరించాలి



-జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ వెల్లడి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూన్ 13):** భూ సమ స్యలను సాధ్య మైనంత వరకు రెవెన్యూ సదస్సులోనే పరిష్కరిం చాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధి కారులకు సూచించారు. శు క్రవారం వికారాబాద్ ముని సిపల్ పరిధిలోని ఎన్నేపల్లిలో నిర్వహిం చిన రెవెన్యూ సదస్సును జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆకస్మికంగా సంద ర్శిం చారు. అర్జీదారుల సమస్యలను స్వయంగా వివరాలు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

మిగతా 2లో

# విద్యతో వ్యాపారం... వత్తాస్ పలుకుతున్న అధికారులు

▶▶ ప్రవేట్ స్కూల్స్‌లో అధిక ఫీజుల దోపిడి పై ఎంఈఓకు వినతి

▶▶ ప్రైవేటు పాఠశాలలకు నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్న అధికారులు




బాలాపూర్ మేజర్ న్యూస్(జూన్ 13): ప్రైవేటు విద్యా సంస్థలన్నీ వ్యాపారం.. వారికి ఉన్నతాధికారులు వత్తాసు పలుకుతున్నారు. ప్రైవేటు పాఠశాలల్లో జరుగుతున్న అధిక ఫీజు దోపిడీని అరికట్టాలి అంటూ బాలాపూర్ మండల విద్యాశాఖ అధికారి కృష్ణయ్య కు భారతీయ జనతా పార్టీ నేతలు వినతి పత్రం అందజేశారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అక్షర ఇంటర్నేషనల్ స్కూల్ లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ శ్రీ చైతన్య స్కూల్ గాయత్రి స్కూల్ లాంటి అనేక ప్రైవేట్ పాఠశాలలను దోపిడీ కొనసాగుతుందని భారతీయ జనతా పార్టీ బడంగ్ పేట్ కార్పొరేషన్ అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. ప్రైవేటు పాఠశాలలు అడ్డు అదుపు లేకుండా ఇష్టం వచ్చినట్లు పేద ప్రజలను దోచుకు తింటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోకపోవడంతో పుట్టగొడుగుల ప్రైవేటు స్కూల్స్ పుట్టుక వస్తున్నాయని అధికారులకు ఫిర్యాదులు వచ్చినా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ నిబంధనను విరుద్ధంగా వైన్స్ పక్కన ఓ ప్రైవేటు పాఠశాల వెలిసిందని దీనిపై చర్యలు తీసుకోవాలని అనేకసార్లు ఫిర్యాదు చేసిన అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. నోటీసుల పేరుతో కాలయాపన చేస్తున్నారు, తప్ప ఎక్కడా చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. బాలాపూర్ మండలంలో ఒక వర్గానికి చెందిన వ్యక్తులు పాఠశాలల వద్ద హిందూ అమ్మాయిని టార్గెట్స్ గా చేసుకొని వేధింపులకు గురి చేస్తున్నారని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు పోరెడ్డి శ్రీనివాసరెడ్డి, మాజీ అధ్యక్షులు నిమ్మల శ్రీకాంత్ గౌడ్, శ్రీనివాసరెడ్డి, వరికుప్పల వెంకటేష్,బ్యాంకు డైరెక్టర్లు కళ్లెం లక్ష్మారెడ్డి, మంగపతి నాయక్, అంతడర్పుల మహేందర్, క్యార గారి అరవింద, స్వీకృత్ రెడ్డి, తోట రవీందర్ రెడ్డి, బంగారు సుమన్, చైతన్య, శివారెడ్డి, కిరణ్ రాజ్, ప్రవీణ్ గౌడ్, పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

▶▶ ఏబీవీపీ నాయకులు కందాడి శ్రీరామ్

▶▶ శ్లోక పాఠశాలపై చర్యలు తీసుకోవాలి



మహేశ్వరం,మేజర్‌న్యూస్(జూన్13): అనుమతులు లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కందాడి శ్రీరామ్ అన్నారు. శుక్రవారం ఏబీవీపీ ఆధ్వర్యంలో శ్లోక పాఠశాలపై చర్యలు తీసుకోవాలని ఎంఈవో కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కందడి శ్రీరామ్ మాట్లాడుతూ.. విద్యను వ్యాపారంగా మార్చి పేద విద్యారుల తల్లి దండ్రులను మాయ మాటలతో అడ్మిషన్లు చేస్తున్న శ్లోక అనే పాఠశాల పై చర్యలు తీసుకోవాలని,సిబిఎస్ఇ, ఐసిఎస్ఇ పేరుతో మోసం చేస్తున్నారని ఓపెనింగ్ పర్మిషన్ ఉందని చెప్పున్న యాజమన్యం పేరుతో మెదటి సంవత్సరం విద్యార్థిలకు లక్షకు పైగా ఫీజులు పెట్టి బ్రాండ్ పేరుతో తో ప్రకటనలు చేసి పెద్ద పెద్ద హోర్డింగులతో వ్యాపారం కోనసాగిస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. సేవా దక్పథంతో నడవాల్సిన పాఠశాల విద్యను వ్యాపారం చేస్తున్నాయన్నారు. యజమన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. లేనియెడల రానున్న రోజుల్లో ఆందోళనలు చేయక తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు చిర్ర వంశి, కందుకూరు నగర కార్యదర్శి భాను ప్రసాద్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ మాట... అంగన్వాడి బాట – ఆటపాటలతో, కథలతో కిడ్స్ వేరిని తలపించేలా తల్లులు




బాలాపూర్ మేజర్ న్యూస్(జూన్ 13): చింతల్ కుంటలోనీ అంగన్వాడి కేంద్రంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 12వ డివిజన్ చింతల్ కుంట అంగన్వాడీ కేంద్రంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం సెక్టర్ నాదర్గుల్ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈనెల 10వ తేదీ నుండి 17వ తేదీ వరకు చక్కని ఆటపాటలతో కథలతో కిడ్స్ వేరిని తలపించేలా తల్లులు మురిపించేలా కార్యక్రమం నిర్వహించడం ఉంటుందన్నారు. చిన్నపిల్లల తల్లులతో చెట్లు నాటించడం స్థానిక తాజా మాజీ కార్పొరేటర్ ఇంద్రావత్ రవి నాయక నేతృత్వంలో హయత్ నగర్ ప్రాజెక్టు టిడిపి ఓ రేణుకా కుమారి సూపర్వైజర్ జ్ఞాన కుమారి అంగన్వాడీ టీచర్స్ సుకన్యాకుమారి ప్రైమరీ స్కూల్ హెడ్ మాస్టర్ సంగీత వివిధ కాలనీల తల్లులు గర్భిణీలు బాలింతలు మహిళలు చిన్నపిల్లలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. విచ్చేసిన అతిథులకు చేతుల మీదగాచిన్నపిల్లలకు పలకలతో పాటు డ్రెస్సులు ఇచ్చి ఆహ్వానించి వారికి కావలసిన పౌష్టిక ఆహారం ఆరోగ్య సూచనలు అందజేశారు. పిల్లల భవిష్యత్తు వారి ఆరోగ్యం గురించి తెలియజేసి రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రెండు సంవత్సరాలు పైబడిన వారికి అంగన్వాడీల కేంద్రంలో చేర్పించాలని, ఐదు సంవత్సరాలు నిండిన వారికి ప్రైమరీ స్కూల్లో చేర్పించాలని కోరడం జరిగిందన్నారు.

# కుల్కచర్ల పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ నారాయణరెడ్డి

**మొదటిపేజీ తరువాయి...** ఈ సందర్భంగా సిబ్బంది పని తీరు, వారి సమస్యలుపై ఆరా తీశారు. సాంకేతికంగా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండి వృత్తి నైపుణ్యం పెంచుకోవాలని సూచించారు. కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలన్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలు, స్టేషన్‌లోని సిబ్బంది వివరాలు, రికార్డుల నిర్వహణ, స్టేషన్ కేసుల స్థితిగతులు, పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాలు జరిగే ప్రాంతాలు, శాంతిభద్రతలు, సంఘ వ్యతిరేక కార్యకలాపాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పోలీస్ స్టేషన్ లో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని క్రైమ్ రేటు ను మరింత తగ్గించేందుకు కృషి చేయాలని, కేసులను త్వరితగతిన పూర్తి చేసి బాధితులకు తగు న్యాయం జరిగేలా పనిచేయాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో కొత్త సమస్యలు ఉత్పన్నం కాకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలి అని తెలిపారు. మండలం లో దొంగతనాల కట్టడిపై దృష్టి పెట్టాలి. సాయంత్రం వేళల్లో రోడ్డుపై విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ లు నిర్వహించాలని అన్నారు. అక్రమ రవాణాలపై దృష్టి సారించి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి శ్రీనివాస్, సీఐ శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఐ రమేష్ కుమార్, స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న

# ప్రైవేట్ పాఠశాలలపై చర్యలేవి?




**మొదటిపేజీ తరువాయి...** అడ్డగోలుగా ఫీజులను పెంచుతూ అది సరిపోదు అనుకొని పాఠశాల యాజ మాన్యులు పాఠ్య పుస్తకాలు. యూనిఫాంలో పేరుతో భారీ దోపిడీకి తెగ బడు తున్నారు. విద్యార్థుల తల్లిదం డ్రులను దోచుకుం టున్న విద్యాసంస్థలు నిబంధనలు పాటిస్తు న్నారా? విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా తమ పిల్లల జీవితాలతో చెలగాటం ఆడుకుంటున్నారని అన్నారు. కొన్ని పాఠశాలల కైతే కనీసం క్రీడా ప్రాంగణాలు కూడా లేవని. ఇరుకు గదులలో విద్యార్థులను కుక్కి విద్యా బోధనలు అందిస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తమ విద్యార్థుల జీవితాలు ఏం కావాలని ప్రభుత్వ యంత్రాంగాన్ని ప్రశ్నిస్తున్నారు? ఉపాధ్యాయులకు కనీస విద్యా అర్హతలు కూడా ఉండడం తెలిపారు. కొన్ని విద్యాసంస్థలు తమ పాఠశాల అబద్ధపు ప్రకటనలతో. ఇంటర్నేషనల్ పాఠశాలలని.. సెంట్రల్ సిలబస్ అందిస్తామని మాయమాటలు చెప్పి విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేసి భారీ దోపిడీకి తెగబడుతున్నారని తెలిపారు. ఇంటర్నేషనల్ పాఠశాలలను ప్రకటనలు చేసి ఆర్భాటం చేసే యాజమాన్యం దానికి తగ్గట్టు నిబంధనలు పాటించడం లేదని అన్నారు. ప్రైవేటు పాఠశాలలు అడ్డగోలుగా దోచుకుంటుంటే వారిని అరికట్టవలసిన విద్యాశాఖ అధికారులు నిమ్మకు నేరెత్తి ఉండడంపై పలు అనుమానాలకు తావిస్తుందని వ్యాఖ్యానించారు. ప్రైవేట్ పాఠశాలలు యాజమాన్లతో విద్యాశాఖ అధికారులు భారీగా ముడుపులు అందుకుంటున్నారని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారుఇప్పటికైనా ఉన్నతాధికారులు గండిపేట్ మండలంలోని విద్యాసంస్థలపై తనిఖీలు నిర్వహించి విద్యార్థుల జీవితాలను కాపాడాలని వారు కోరుతున్నారు.

భూ సమస్యలను సాధ్యమైనంత వరకు

# రెవెన్యూ సదస్సులోనే పరిష్కరించాలి



**మొదటిపేజీ తరువాయి...** భూ సమస్యల పరిష్కార వేదికలుగా రెవెన్యూ సదస్సులు ఎంతగానో ఉపయోగపడతాయని వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తుల వివరాలను దరఖాస్తులు ఆన్లైన్ లో నమోదు చేస్తున్నారా? అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. వివరాల నమోదులో ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. స్వీకరించిన దరఖాస్తులకు రసీదులు అందించాలని, సంబంధిత రిజిస్టర్లలో వివరాలు నమోదు చేయాలని సూచించారు. దరఖాస్తుల స్వీకరణ నమోదు
రిజిస్టర్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. సమస్యల వారీగా అర్జీలను విభజిస్తూ, పక్కాగా రికార్డులను పొందుపర్చాలని అన్నారు. తహసీల్దార్ స్థాయిలో పరిష్కరించదగిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అన్నారు. ప్రజలు సమర్పించే ప్రతి దరఖాస్తును స్వీకరించాలని సూచించారు. ఒకవేళ సమస్యను పరిష్కరించేందుకు నిబంధనలు అంగీకరించని పక్షంలో దరఖాస్తుదారుడికి ఆ విషయాన్ని స్పష్టంగా అర్థమయ్యే రీతిలో తెలియజేయాలని అన్నారు.
సదస్సులో అర్జీలు అందించేందుకు వచ్చే వారితో సున్నితంగా వ్యవహరించాలని రెవెన్యూ సిబ్బందికి సూచించారు. దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలిస్తూ, పూర్తి రికార్డుల ఆధారంగానే వాటిని పరిష్కరించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి వాసు చంద్ర, తహసిల్దార్ లక్ష్మీనారాయణ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# కొల్కులపల్లి ప్రభుత్వ పాఠశాలకు గ్యాస్ సిలిండర్, వంటపాత్రల వితరణ





మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 13): మాడ్గుల మండలం కొల్కులపల్లి గ్రామంలోని మండలపరిషత్ ప్రాథమిక పాఠశాలకు భ్రమరాంబ ఇండియన్ గ్యాస్ డబిల్‌పుర డిస్ట్రిబ్యూటర్ అయిన కొల్కులపల్లి గ్రామస్థులు పంజుగుల ఉదయ భాస్కర్ తన తల్లిదండ్రులు పంజుగుల సుమతమ్మ, చిన్న మల్లయ్యల కోరికమేరకు శుక్రవారం 10వేల రూపాయల విలువచేసే ఇండియన్ గ్యాస్ సిలిండర్ , వంటపాత్రలు అందజేశారు. అదేవిధంగా పంజుగుల సుమతమ్మ, మల్లయ్యగౌడ్‌ల అల్లుడు దివంగత బత్తిని శ్రీనివాస్‌గౌడ్ జ్ఞాపకార్థంగా పాఠశాల విద్యార్థులు 70 మందికి తినడానికి ప్లేట్లు అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అన్నెపాక రామలింగం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఏఎమ్‌సి మాజీ చైర్మన్, కొల్కులపల్లి మాజీ ఎంపిటిసి సభ్యులు భట్టు కిషన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రభుత్వ పాఠశాలకు గ్యాస్ సిలిండర్, వంటపాత్రలు అందజేసిన దాతలను అభినందించారు. అంతకుముందు ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో ఏఎమ్‌సి మాజీ చైర్మన్‌ను, దాతలను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం స్థానిక గ్రామపంచాయతి కార్యాలయం ఎదుట రాష్ట్ర ప్రభుత్వం మహిళాశక్తి పథకం ద్వారా ముస్లీం, మైనార్టీ మహిళలైన ఎం.డి ఖాజాషరీఫ్ బేగం, శాకీరాబేగంలకు మంజూరైన కుట్టుమిషన్లను ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు జెనిగెల దుర్గాప్రసాద్ యాదవ్, గ్రామస్థులు పాల్గొన్నారు.

# చదువుతోనే సమాజంలో గుర్తింపు...

**కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తుంకి రమేష్**



**విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందజేస్తున్న తుంకి రమేష్**

**శామీర్ పేట,మేజర్ న్యూస్(జూన్13)**
చదువుతూనే సమాజంలో మంచి గుర్తింపు గౌరవం లభిస్తుంది అని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తుంకి రమేష్ అన్నారు. శుక్రవారం అలియాబాద్ పుర పాలక సంఘం మజీద్ పూర్ ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు ఎండి మజీద్ అలీ తో కలిసి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, దుస్తువులను అందజేశారు. కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ బిక్షపతి, మాజీ సర్పంచ్ ఎల్ల మల్లేష్, అబ్బ గౌని భాస్కర్ గౌడ్, గిర్మాపూర్ నర్సింగరావు గౌడ్, తుంకి స్వామి, తుంకి లక్ష్మయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# హిందువులపై కక్ష సాధింపు ఎందుకు

**▸▸ అమాయక హిందువులపై బనయించిన కేసులను ఖండిస్తున్నాం**

**▸▸ బాధిత కుటుంబాలకు బిజెపి అండగా ఉంటుంది: అందేలా శ్రీరాములు**



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 13):అమాయక హిందువులపై కక్ష సాధింపు సరైంది కాదని, జల్ పల్లిలో నివసిస్తున్న అమాయక హిందువులను పోలీసులు అరెస్టు చేయడాన్ని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి అందేలా శ్రీరాములు ఖండించారు.మైలార్దేవ్ పల్లి డివిజన్ లోని లక్ష్మీగూడా ప్రాంతంలో బక్రీద్ సందర్భంగా ఆదివారం రాత్రి గోవుల కళేబరాలను అక్రమంగా తరలిస్తున్న డీసీఎం వాహనాన్ని అడ్డుకున్న సంఘటనకు సంబంధించి, మహేశ్వరం నియోజకవర్గం జల్ పల్లిలో నివసిస్తున్న అమాయక హిందువులను టార్గెట్ చేస్తూ, పోలీసులు కేసులు నమోదు చేసి చంచల్ గూడ జైలుకు పంపించారు. ఈ మేరకు శుక్రవారం బిజెపి ఇన్చార్జ్ అందేలా శ్రీరాములు జల్ పల్లి గ్రామంలో అరెస్టయిన హిందువుల కుటుంబాల నివాసానికి వెళ్లి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, ధైర్యాన్ని అందించారు. ఈ సందర్భంగా అందేలా శ్రీరాములు మాట్లాడుతూ. హిందువులకు అండగా బిజెపి ఉంటుందని, కష్ట సమయంలో హిందువుల కుటుంబాలకు అన్ని విధాలుగా, న్యాయపరమైన సహాయంతో పాటు భారతీయ జనతా పార్టీ వారి వెంట నిలుస్తుందని హామీ ఇచ్చారు. అమాయకులను లక్ష్యంగా చేసుకొని వత్తిడి చర్యలకు పాల్పడితే, కాషాయ దళం మౌనంగా ఉండదని, ప్రజాస్వామ్యబద్ధంగా, ఉద్యమించేందుకు సిద్ధంగా ఉన్నామని పోలీస్ శాఖను శ్రీరాములు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జల్ పల్లి మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు మనోజ్, బిజెపి సీనియర్ నాయకులు గొరిగే మల్లేష్, షేర్ సింగ్ యోగి, శాంత్ కుమార్, నర్సింగ్ గౌడ్, సంతోష్, గొరిగే శ్రీకాంత్, శివ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, బోద హరికృష్ణ, శివ, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కందేనెల్లి గ్రామంలో చోరీ



**పెద్దెముల్, మేజర్‌న్యూస్ (జూన్ 13)**ః కందేనెల్లి గ్రామానికి చెందిన జంగం ప్రభులింగం ఇంట్లో 12-06-2025 తేదీ నాడు రాత్రి ఇంటికి తాళం ఉన్నది గమనించిన దొంగ సుమారు 93,000 విలువ గల నగలు దొంగిలించాడు. సంఘటన స్థలంలో ఆధారాల కోసం డాగ్ స్క్వాడ్ మరియు క్లూస్ టీమ్ సహాయం తో ముమ్మర గాలింపు దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపిన పెద్దెముల్ ఎస్సై ప్రశాంత్ వర్ధన్ తెలిపారు.

## సీజన్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : మున్సిపల్ కమిషనర్ శంకర్





ఆమనగల్లు మేజర్ న్యూస్ (జూన్ 13 ): ప్రస్తుత వర్షాకాల సీజన్ లో అంటువ్యాధులు వ్యాపించే అవకాశాలు ఉన్నాయి అని సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆమనగల్ మున్సిపాలిటీ కమిషనర్ శంకర్, మండల వైద్యాధికారిని మంజుల అన్నారు. శుక్రవారం ఆమనగల్లు మున్సిపాలిటీలో వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా మెడికల్ సిబ్బంది, మునిసిపల్ సిబ్బందితో కలిసి ర్యాలీ నిర్వహించి ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. అదేవిధంగా వనమహోత్సవం లో భాగంగా ఆమనగల్లు కస్తూర్బా గాంధీ, పాఠశాలల్లో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని కమిషనర్ కోరారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది మున్సిపల్ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు, పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు ఉన్నారు.

## డెంగ్యూ మలేరియా ప్రబలకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి : నార్సింగి కమిషనర్




గండిపేట్ మేజర్ న్యూస్ (జూన్ 12)డెంగ్యూ మలేరియా విష జ్వరాల బారిన పడకుండా ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని నార్సింగ్ మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం నార్సింగి మున్సిపాలిటీ లో 100 రోజుల ప్రణాళికలో భాగంగా డెంగ్యూ మలేరియా నివారించుటకు ర్యాలీ మరియు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా నార్సింగి మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ. మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నీరు నిల్వ ఉన్న చోటు ఆయిల్ బాల్స్ ను రసాయనాలను కమిషనర్ స్వయంగా చల్లారు. ప్రతి ఇంట్లో ఇంటి యజమానులు నీరు నిల్వ ఉన్న చోట టెమోపాస్ కెమికల్ స్ప్రే చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవనీయులు మేనేజర్ నాగేంద్రబాబు , డి .ఇ .ఇ. నరేష్ , ఏఈ శ్రీనివాస్ , హెచ్ ఇ ఓ శ్రీధర్ , వార్డు అధికారులు జవాన్లు ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

**IN THE COURT OF THE MACT CUM DISTRICT JUDGE AT MAHABUBNAGAR**
O.P.NO. 377 of 2023
Between:
Smt.K.Ramulamma and others
And, ...Petitioners
B.Ramu and others
...Respondents

**NOTICE**

To.
Praveen Kumar Byagari, S/o. B.Ramulu, aged major, Occ: Owner of the Bus bearing No.TS-34-TA-5818, R/o. H.No.1-42, Kothakota village and mandal, Wanaparthy District (as per Policy) and H.No.5-42, Angadi Raichur, Kodangal mandal, Vikarabad District (As per R.C.)
...Respondent No.2

Take notice of the fact that in the above O.P filed by the petitioners claiming compensation U/s. 166 M.V.Act, 1988 against you and three others and it is posted on 23-06-2025 for your appearance, hence you are hereby directed to appear before the court on the said date, either in person or through an Advocate, in case you have failed to appear before this Hon'ble court on 23-06-2025 at 10.30 AM, the case will be decided as exparte against you.

//By order of the court//

**S.VINOD KUMAR**
B.Sc., B.Ed., LL.B., Advocate
Flat No.105, Asta Laxmi
Apartments Station Road,
Mahabubnagar. Cell 9908560622

# మోడీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి

▶▶ బీజేపీ నాయకులు బోసుపల్లి ప్రతాప్ ▶▶ నాగారంలో మోడీ ప్రభుత్వం సంకల్ప సాకారం కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ నాయకులు



మహేశ్వరం, మేజర్ న్యూస్(జూన్ 13): దేశ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని బీజేపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ కన్వీనర్ బోసుపల్లి ప్రతాప్ అన్నారు. శుక్రవారం మండలంలోని నాగారంలో కుండే వెంకటేష్ ఫంక్షన్ హాల్లో మండల పార్టీ అధ్యక్షుడు టి యాధిష్ ఆధ్వర్యంలో 11 సంవత్సరాల కార్యశాల మోడీ ప్రభుత్వం సంకల్ప సాకారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ.. 2014లో భారతదేశ ప్రజలు చారిత్రక నిర్ణయం తీసుకుని బిజెపిని గెలిపించి నరేంద్ర మోడీని ప్రధాని పదవికి ఎన్నుకున్నారు. అప్పటి నుంచి 11 సంవత్సరాలుగా ఆయన అహర్నిశలు దేశాభివృాఎద్ధికి, ప్రజల అభివృాఎద్ధికి, దేశ గౌరవం పెంపొందించేందుకు అకుంఠిత దీక్షతో, అంకితభావంతో అలుపెరుగని పనిచేస్తున్నారు. ఈ కాలాన్ని సుశాసన యుగం అని నిశ్చయంగా చెప్పవచ్చు. నరేంద్ర మోడీ ఒక సామాన్య కుటుంబం నుంచి వచ్చి, గజగజలాడే రాజకీయ వాతావరణంలో దేశానికి దిశా నిర్దేశం చేసిన గొప్ప నాయకుడని తెలిపారు. ఆయన నాయకత్వంలో సబ్కా సాత్.. సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్ అనే నినాదం కార్యరూపం దాల్చింది. 11 ఏళ్ల మోడీ పాలనలో ప్రజాసంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని అన్నారు. భారత్మాల, సాగర్మాల ప్రాజెక్టులు రోడ్లు, నౌకాశ్రయాల అభివృద్ధి, ఉజ్వల యోజన మహిళలకు ఉచిత గ్యాస్ కనెక్షన్లు, హర్ ఘర్ జల్, స్వచ్ఛ భారత్ మిషన్ పరిశుభ్రత, తాగునీటి వినియోగం, ఉజ్వల్ స్కీమ్, సౌభాగ్య యోజన విద్యుతీకరణ, డిజిటల్ ఇండియా టెక్నాలజీని ప్రజల ముంగిటకి, డిజిటల్ ఇండియా ఉద్యమం ద్వారా గ్రామాలకూ ఇంటర్నెట్ సేవలు, ఆధార్ ఆధారిత సేవలు, యూపీఐ పేమెంట్స్ ద్వారా పారదర్శకత, మేక్ ఇన్ ఇండియా, స్టార్ట ఇండియా ద్వారా యువతకు ఉద్యోగావకాశాలు, ఆత్మనిర్భర్ భారత్ స్వయంపూర్ణత దిశగా అడుగులు వేశాయని పేర్కొన్నారు. కోవిడ్ సమయంలో దేశీయ ఉత్పత్తులకు ప్రాధాన్యం ఇవ్వడం, వాక్సిన్ తయారీ, పీపీఈ కిట్ల ఉత్పత్తి, అగ్రికల్చర్ నుంచి డిఫెన్స్ వరకూ స్వావలంభన ప్రోత్సహించడంలో మోడీ దూరదృష్టి స్పష్టంగా కనిపించిందని అన్నారు. సామాజిక న్యాయం, సంక్షేమం జన్ ధన్‌యోజన ద్వారా దేశం సుమారు 70 కోట్ల మందికి బ్యాంక్ ఖాతాలు తద్వారా రూ. 44 లక్షల కోట్లు నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో లంచాలకు అవకాశం ఇవ్వకుండా పంపించారని తెలిపారు.. ఆయుష్మాన్ భారత్ ద్వారా 50 కోట్ల మందికి ఆరోగ్య బీమా, ముద్రా యోజన ద్వారా స్వయం ఉపాధికి రుణాలు, వన్ నేషన్ వన్ రేషన్ కార్డ్, ఈ-శ్రమ్ పోర్టల్ అంతర్జాతీయ యోగ దినోత్సవం ఏర్పాటు చేశారని అన్నారు. ప్రపంచనాయకులతో బలమైన సంబంధాలు ఇజ్రాయేల్, అమెరికా, ఆస్ట్రేలియా, జపాన్, గల్ఫ్ దేశాలతో బంధాలు, చైనాకి ఎదురుగా గట్టి స్థానం, పాకిస్తాన్ ఉగ్రవాదానికి ఆపరేషన్ సింధూర్ తో ధీటైన సమాధానం ఇచ్చిరని అన్నారు. శాస్త్ర, సాంకేతిక రంగాల్లో భారత విజయం, చంద్రయాన్ 3, ఆదిత్య ఎల్1, విక్రమ్ సారాభాయ్ స్పేస్ పోర్ట్, ఇస్రో డీఆర్డీవో వంటి సంస్థలకు ప్రోత్సాహం 5జీ టెక్నాలజీ ఆవిష్కరణ, ఆర్థిక రంగ సంస్కరణలు, భద్రత, ఉగ్రవాద నిరోధం, పుల్వామా దాడికి బలాకోట్ ప్రతీకారం, 370 అధికారం రద్దు కాశ్మీర్ లో ఒకే భారత చట్టం, సీఏఏ, ఎన్ఆర్సీ వంటి చట్టాలు దేశ భద్రతపై దృఎష్టి, నరేంద్ర మోడీ 11 సంవత్సరాల పాలనలో భారత్ అభివృద్ధి పథంలో ముమ్మరంగా దూసుకుపోయిందని పేర్కొన్నారు. ఒక సామాన్య వ్యక్తి ప్రధానిగా మారి, దేశాన్ని ప్రథమ స్థానానికి తీసుకెళ్లిన ఆదర్శ నాయకుడు నరేంద్ర మోడీ, ఆయన పాలనలో దేశానికి స్థిరత, అభివృద్ధి, గౌరవం లభించాయని అన్నారు. ఈ 11 ఏళ్ల సుపరిపాలన భారత రాజకీయ చరిత్రలో ఒక బంగారు అధ్యాయంగా నిలిచిపోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహ్మారెడ్డి, పాపయ్యగౌడ్, కడారి జంగయ్య యాదవ్, అనంతయ్యగౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి అయిళ్ల యాదయ్యగౌడ్, కిసాన్ మోర్చ ప్రధాన కార్యదర్శి పోతర్ల సుదర్శన్ యాదవ్, మాధవచారి, కుండే వెంకటేష్, కుమార్, దేశ్యనాయక్, కాసాని వెంకటేష్, ముత్యం, మనోహర్, శ్రీనివాస్ ,రమేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అక్షరాభ్యాసం...



మణికొండ మేజర్ న్యూస్ (జూన్ 13): మణికొండ మున్సిపల్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం అక్షరభ్యాసం కార్యక్రమం ఏర్పాటుచేయగా ముఖ్యఅతిథిగా మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ రామక్రిష్ణారెడ్డి పాల్గొని విద్యార్థులచే అక్షరాభ్యాసం చేసించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్యంలో మొదటి అక్ష రమాలతో విద్యార్థుల జీవితాన్ని ప్రారంభించి భవిష్యత్తులో ఉన్నతమైన స్థాయికి తీసుకెళ్లేవిధంగా ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యాను అందించాలని అన్నారు. విద్యార్థుల ఉన్నమైన భవిష్యత్తు ఉపాధ్యాయులపైనే ఆధారపడి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ధశరథ్ నాయక్, నార్సింగి మార్కెట్ కమిటి మాజీ వైస్ చైర్మన్ బుద్దొళు శ్రీరాములు, మణికొండ మున్సిపల్ బిజెపి అధ్యక్షులు బి. రవికాంత్‌రెడ్డి, మార్కెట్ కమిటి డైరెక్టర్ ఏర్పుల కుమార్‌తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పాటల పల్లకి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**ఉద్యమ కళాకారుడు మస్కు మహేష్**



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూన్ 13): ఈ నెల 15న కరీంనగర్‌లో జరిగే12 గంటల పాటల పల్లకి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రంగారెడ్డి జిల్లా ఉద్యమ కళాకారుడు మస్కు మహేష్ కోరారు. శుక్రవారం మహేష్ ప్రతిక ప్రకటనలో తెలుపుతూ... తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న కళాకారులకు న్యాయం చేయాలని ఉద్యమ గాయకులు నేర్నాల కిషోర్ ఆధ్వర్యంలో న్విహించే పాటల పల్లకి కార్యక్రమంలో ఉద్యమ కళాకారులు పాల్గొని విజయవంతం చేయాలని, తెలంగాణ రాష్ట్ర ఏర్పడ్డాక నిజమైన కళాకారులకు అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉదయ 10 గంటల నుండి రాత్రి 10 గంటలకు జరిగే కార్యక్రమానికి ఉద్యమకారులు, మేదావులు, కళాకారులు హాజరై విజయవంతం చేయాలని మహేష్ కోరారు.

# "అంగన్‌వాడి పిలుస్తుంది రా"

▶▶ బాలలకు పోషకాహారం అందించాలి ▶▶ అంగన్‌వాడి సూపర్ వైజర్ జ్యోత్స్న



కొందుర్గు, మేజర్ న్యూస్ ( జూన్ 13) : బాలలకు పోషకాహారం అందించినప్పుడే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని అంగన్‌వాడి సూపర్ వైజర్ జ్యోత్స్న అన్నారు. శుక్రవారం కొందుర్గు మండల పరిధిలోని ముట్పూర్ అంగన్‌వాడి కేంద్రంలో ఈ విద్యా సంవత్సరంలో పిల్లలు అధిక సంఖ్యలో బడిలోచేర్పించి మంచి భవిష్యత్తు పునాదులు వేయాలని ఉద్దేశ్యంతో చిన్నారులను అంగన్ వాడీ కేంద్రంలో చేర్పించాలని కోరారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ... చిన్నారుల చదువుతో, ఆట పాటలతో విద్యను అభ్యసించాలని, టీచర్లు ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకోవాలని ఆమే తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను తప్పనిసరిగా అంగన్‌వాడి కేంద్రంలో చేర్పించాలని కోరారు. అంగన్‌వాడీ చిన్నారులకు అర్థమైన రీతిలో పరికరాల ద్వారా విద్యను అభ్యసనం చేయించాలని అన్నారు. అంగన్‌వాడి టీచర్ అనురాద ఆద్వర్యంలో ఇంటింటికి వెళ్ళి అంగన్‌వాడి పిలుస్తుంది రా అని బాలలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చిన్నారుల తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గోన్నారు.



## బసవేశ్వర జయంతి ఉత్సవాలకు తరలిరండి




ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (జూన్ 13): ఈ నెల 16న మహబూబ్‌నగర్ జిల్లా బూత్పూర్ రోడ్డులో గల వాసవి కళ్యాణమండపంలో నిర్వహించే మహాత్మా బసవేశ్వర జయంతి ఉత్సవాలకు వీరశైవ సమాజం భారీ ఎత్తున తరలిరావాలని వీరశైవ సమాజం అధ్యక్షుడు బొబ్బిలి ప్రవీణ్ పిలుపునిచ్చారు. శుక్రవారం షాద్‌నగర్ పట్టణంలో బసవేశ్వర జయంతికి సంబందించిన వాల్‌ఫోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బసవేశ్వర జయంతి కార్యక్రమాన్ని భారీ ఎత్తున్న నిర్వహించనున్నట్లు ఈ కార్యక్రమానికి ఉజ్జయిని జగద్గురు శ్రీ సిద్దిలింగ రాజిదే శిఖేంద్ర శివాచార్య మహాస్వామి, చంద్రశేఖర శివాచార్య మహాస్వామి, మల్లికార్జున విశ్వరాజ శివాచార్య మహాస్వామి హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. షాద్‌నగర్ నియోజకవర్గం నుండి వీరశైవులు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మెన్ అగ్గనూరి విశ్వం, వీరశైవ సమాజం పాలమూరు జిల్లా అధ్యక్షుడు ముక్త శ్రీశైలం, గౌరవ అధ్యక్షుడు బసవేశ్వర్, ప్రధాన కార్యదర్శి శ్రవణ్ కుమార్, పట్నం సంతోష్ కుమార్, సుంకు విశ్వం, మఠం రాజయ్య, సంగయ్య స్వామి, చాట్ల రమేశ్, కిరణ్, రాజు, కుమార్,ప్రవీణ్, రాజేశ్, గౌరీ శంకర్, వీరేశం తదితరులు పాల్గొన్నారు.

## రసాయనిక ఎరువుల వాడకం తగ్గించాలి

▶▶ వ్యవసాయ శాస్త్రవేత్తలు డా.. టి .రామ్ ప్రకాష్, డా.. బి. పద్మజ

▶▶ పాల్గొన్న జిల్లా వ్యవసాయ అధికారి నర్సింహరావు ▶▶ పిఏసిఎస్ చైర్మెన్ హన్మంత్ రెడ్డి



మంచాల, మేజర్ న్యూస్ (జూన్ 13) : రైతులు సాగు చేసే పంటల్లో యూరియాతో పాటు, రసాయనిక ఎరువులను తగ్గించాలని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం శాస్త్రవేత్తలు డా.. టి .రామ్ ప్రకాష్, డా.. బి. పద్మజ అన్నారు. శుక్రవారం మండలంలోని చిత్తాపూర్ గ్రామంతో పాటు, మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో భాగంగా పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. పంట మార్పిడితో భూసారం పెరుగుతుందన్నారు. విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసినప్పుడు రశీదులు భద్రపరుచుకోవాలని సూచించారు. అధికారుల సూచనలు, సలహాలు పాటించి అధిక దిగుబడులు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి నర్సింహరావు, శాస్త్రవేత్తలు శ్రీనివాస్, సునీత, ఏడీఏ సుజాత, మండల వ్యవసాయ అధికారి కృష్ణమోహన్, ఏఈవో నిఖిత, రైతులు పాల్గొన్నారు.

# గూడూరు అంగన్‌వాడీ కేంద్రంలో బడిబాట కార్యక్రమం



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూన్ 13): మండలంలోని గూడూరు, మాలగూడూరు అంగన్వాడీ కేంద్రాలలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం కార్యక్రమంలో భాగంగా ఐసీడీసీ ప్రాజెక్ట్ మహేశ్వరం సీడీపీవో శాంతి శ్రీ పాల్గొన్నారు. 2025-26 విద్యా సంవత్సరానికి గాను అంగన్వాడీ కేంద్రాలకు పిల్లలను ఆహ్వానించారు. మూడు సంవత్సరాలు నిండిన బాలబాలికలను అంగన్‌వాడీ కేంద్రమునకు పంపించాలని కోరారు. విద్యార్థులకు అక్షరభ్యాసంతో పాటు,కిండర్ గార్డెన్‌లో ఆకుకూరలు, కూరగాయల మొక్కలు నాటారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ సబిత, ఎంఈవో నర్సింహ, పంచాయతీ కార్యదర్శి కృష్ణ, ప్రధానోపాధ్యాయులు, ఏఎల్ఎంఎస్‌సీ కమిటీ సభ్యులు, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

# సరస్వతి మాత పూజతో ...
# పెద్దేముల్‌లో స్వామి వివేకానంద పాఠశాల ప్రారంభం



పెద్దేముల్ స్వామి వివేకానంద పాఠశాలల్లో సరస్వతి పూజతో పున ప్రారంభం చేస్తున్న ప్రిన్సిపాల్ జయంతి



సరస్వతి పూజల్లో పాల్గోన్న కరస్పాండెంట్ కరుణాకర్ రెడ్డి


చిన్నారులకు ఏర్పాటు చేసిన ఆట వస్తువులు

## కరస్పాండెంట్ కరుణాకర్‌రెడ్డి

**పెద్దేముల్,మేజర్ న్యూస్ ( జూన్ 13)ః** పెద్దేముల్ మండల కేంద్రంలోని స్వామి వివేకానంద పాఠశాలల్లో శుక్రవారం నేత్రపర్వంగా పాఠశాల పున ప్రారంభం చేశారు. ఇందులో కరస్పాండెంట్ కరుణాకర్‌రెడ్డి, ప్రిన్సిఫాల్ బి. జయంతి, వైస్ ప్రిన్సిఫాల్ హరిసుదన్‌రెడ్డి, ఉపాద్యాయులు రాధ, సునిత, కల్పనా, నిర్మల, ఆశోక్, నరేష్‌రెడ్డితో పాటు పలువురు ఉపాద్యాయులు విద్యార్థులకు స్వాగతం పలికారు. ప్రతి ఏటా విద్యార్థుల శాతం పెంచడంతో పాటు వారికి మెరుగైన విధ్యను అందచేయడం జరుగుతుందన్నారు. ఇందుకు తల్లి తండ్రుల సహకారం అందన్నారు. అనుభవైజ్ఞులైన ఉపాద్యాయులతో విద్యాభోదన అందించడం జరుగుతుందన్నారు.పాఠశాలకు క్రమం తప్పకుండా విద్యార్థులు వచ్చేల చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.నర్సరీ నుండి 5వ తరగతి వరకు అడ్మీషన్‌లు కూడ ప్రారంభం అయ్యాయని, విద్యార్థుల తల్లి తండ్రులు సకాలంలో అడ్డీషన్‌లు చేయాలని కరస్పాండెంట్ కరుణాకర్‌రెడ్డి, ప్రిన్సిఫాల్ బి. జయంతిలు కోరారు.

## ఎమ్మెల్యే సహకారంతో దశల వారిగ
# ఇందిరమ్మ ఇండ్లు మంజురు

- ఇందిరమ్మ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఆశోక్‌రెడ్డి
- దుగ్గాపూర్‌లో 10 మంది లబ్ధిదారులకు ప్రోసిడింగ్‌లు పంపిణి

**పెద్దేముల్,మేజర్ న్యూస్ ( జూన్ 13)ః** ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి సహకారంతో దశల వారిగ పేదలకు ఇండ్లు మంజురవుతాయని పెద్దేముల్ మండల దుగ్గాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ గ్రామ కమిటి అధ్యక్షుడు ఆశోక్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పెద్దేముల్ మండల దుగ్గాపూర్ గ్రామంలో పది మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల సర్టిఫీకట్‌లను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజురు చేయడం జరుగుతుందన్నారు. ఒక్క సారి కాకుండా దశల వారిగా ఇవ్వటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ గ్రామ కమిటి సభ్యులు ఆంజిలయ్య, పద్మమ్మ, శాంతబాయితో పాటు పంచాయతి కార్యదర్శి పకీరప్ప, గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.


పెద్దేముల్ మండల దుగ్గాపూర్ గ్రామంలో ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇండ్ల ప్రోసిడింగ్‌లను అందచేస్తున్న నాయకులు


పది మంది లబ్ధిదారులకు ఇండ్ల సర్టీఫికట్‌లను అందచేసిన దృశ్యం

# అమ్మ మాట అంగన్వాడీ బాట...




**మోమిన్ పేట్,మేజర్ న్యూస్ (జూన్13):** అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమంలో భాగంగా, మండల పరిధిలోని మల్ రెడ్డిగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 3 సంవత్సరాలు నిండిన వారిని, అంగన్ వాడి కేంద్రంలో చేర్పించాలని, మరియు, 5 సంవత్సరాలు, నిండిన వారి నీ ప్రైమరీ పాఠశాలలో చేర్పించాలని,పిల్లల తల్లిదండ్రులను, గ్రామ పెద్దలతో,సమావేశం, నిర్వహించారు,అనంతరం, ఏ, డబ్ల్యూటీ, సుజాత,మాట్లాడుతూ....,ప్రభుత్వం పాఠశాలలో చదివే విద్యార్థి విద్యార్థులకు, నర్సరీ, ఎల్కేజీ, యూకేజీ, ఉచిత పుస్తకాలను, పంపిణీ చేస్తుందన్నారు. అలాగే ఉచితంగా ఏకరూపం దుస్తులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అందుకే2, మరియు ఐదు సంవత్సరాలు, నిండిన, వారిని పాఠశాలలో చేర్పించాలని, ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఏ డబ్ల్యు హెచ్ రాములమ్మ, ఉపాధ్యాయులు, శ్రీనివాస్, సేవ్యా నాయక్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలలో
## ఉచిత నాణ్యమైన విద్య లభిస్తోంది...

### మేడిపల్లి ప్రాథమిక పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం



**మేడిపల్లి మేజర్ న్యూస్ జూన్ 13**
ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేడిపల్లి కమలానగర్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి జి.శ్రీనివాస్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు పి. భాస్కర్ల ఆధ్వర్యంలో పాఠశాలలో కొత్తగా చేరిన ప్రీ ప్రైమరీ, ఒకటవ తరగతి విద్యార్థులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో ఉచిత నాణ్యమైన విద్య లభిస్తోందని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆర్. హెలీనా, ఎన్. మాధవి, బి. జయలక్ష్మీ, సిఆర్పి. లక్ష్మీ, సత్యసాయిబాబా ప్రతినిధి సౌమ్య, ప్రీప్రైమరీ టీచర్లు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
శనివారం
14 జూన్ 2025

# కాంగ్రెస్ ప్రభుత్వహయాంలో అర్హులందరికి ఇందిరమ్మ ఇండ్లు

## నందిగామలో ఇందిరమ్మ ఇండ్ల భూమిపూజలో మండల కాంగ్రెస్ నాయకులు



నందిగామ, మేజర్‌న్యూస్ (జూన్ 13): ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరుచేస్తున్నట్లు నందిగామ మాజీ ఎంపిటిసి కొమ్ము కృష్ణ, మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను ఇండ్లులేని పేదలంతా సద్వినీయోగం చేసుకోవాలని వారు కోరారు. ఈమేరకు నందిగామ మండల కేంద్రంతో పాటు మండలపరిధిలోని బండగుట్టతాండలో శుక్రవారం కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరుచేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు స్థానిక నాయకులు, లబ్ధిదారులతో కలిసి కాంగ్రెస్ నాయకులు భూమిపూజ చేశారు. అదేవిధంగా మండల పరిధిలోని సిడితాండ గ్రామపంచాయతి పరిధిలోని తాటిగడ్డతాండలో లబ్ధిదారు జటావత్ చాందిని ఇంటి నిర్మాణ పనులను పంచాయతి కార్యదర్శి మూడావత్ రవీందర్‌నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా నందిగామలో నిర్వహించిన ఇందిరమ్మ ఇండ్ల భూమిపూజలో మాజీ ఎంపిటిసి కొమ్ము కృష్ణ, కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో అర్హులందరికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరుచేసిందని తెలిపారు. లబ్ధిదారులంతా ప్రభుత్వ నిబంధనల మేరకు ఇండ్లు నిర్మించుకొని ప్రభుత్వం ద్వారా బిల్లులు పొందాలని కోరారు. తాటిగడ్డతాండలో నిర్వహించిన కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ కరుణాకర్ రెడ్డి, నాయకులు జటావత్ తుల్చా,ఈశ్వర్, జటావత్ లక్ష్మణ్ నాయక్, కారోబార్ శ్రీనివాస్ పాల్గొనగా మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు జిల్లెల రామ్‌రెడ్డి, పిట్టల రాములు, అంతయ్య, ఎర్రగారి రమేష్ ,చించోటి కృష్ణగౌడ్, గంగిశెట్టి శ్రీశైలం, సార వెంకటేష్, కేశమోని రామచంద్రి, శివగల సతీష్, తడకల జంగయ్య, బుర్రి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులపై దాడులను ఖండిస్తున్నాం : తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు జగదీష్

తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( జూన్ 13) : సమాజంలో జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (%ఔజీఖీ%) రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు జగదీష్ అన్నారు.శుక్రవారం తుర్కయంజాల్ చౌరస్తాలో జర్నలిస్టులు, సాక్షి కార్యాలయాలపై జరుగుతున్న దాడులకు నిరసనగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు జగదీష్ మాట్లాడుతూ సమాజంలో జర్నలిస్టుల పాత్ర ముఖ్యమని, జర్నలిస్టులపై అక్రమంగా కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు.సాక్షి కార్యాలయాలు, జర్నలిస్టులపై దాడులు, కొమ్మినేని శ్రీనివాస్ రావు అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.జర్నలిస్టులపై రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు పి.వెంకటేష్, పి.క్రాంతి కుమార్ ,ఇబ్రాహీంపట్నం నియోజకవర్గం అధ్యక్షులు సిలివేరు యాదగిరి, ఉపాధ్యక్షులు జీ.శివ, జే.కుమార్, పి.శ్రీనివాస్, సహాయ కార్యదర్శి



ఎర్ర లింగం. కోశాదికారి ఏ.రవీందర్,ప్రచార కమిటీ సభ్యులు మణికుమార్, బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా కోశాధికారి బచ్చిగళ్ళ రమేష్, సిపిఎం తుర్కయంజాల్ మున్సిపల్ కార్యదర్శి కిషన్, సిపిఎం నాయకులు ఆశీర్వాదం, సత్యనారాయణ, శ్రీనివాస్, కమిటీ సభ్యులు సత్యం, వెంకటేష్ గౌడ్ మల్లేష్, కృష్ణ, ఉపేందర్, తదితరులు ఉన్నారు.

# రావిర్యాల పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం

- చదువుల తల్లి సరస్వతి దేవి దీవెనలతో అక్షరాభ్యాసం - మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు





జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( జూన్:13): మండల పరిధిలోని రావీర్యా ల మండల ప్రాథమిక పాఠశలల్లో సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమములో ఏకరూప దుస్తుల పంపిణీ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు పాల్గొన్నారు. రాజు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలల కనుగుణంగా ప్రభుత్వ పాఠశాలలో ఉచిత పుస్తకాలు. ఏకరూప దుస్తు లు , ఇంగ్లీష్ లో బోధించడం. ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు ఇప్పుడు ప్రభుత్వ పాఠశాలలో కల్పించే సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి. అందుకే విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో జైన్ అవుతున్నారని ఆయన తెలిపారు. ఈ పాఠశాలలో మన ప్రధానోపాధ్యాయులు మంజు భార్గవి మరియూ ఉపాధ్యాయ బృందం చక్కగా విద్యాబోధన చేస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శివ కుమార్. మాజీ సర్పంచ్ కృష్ణయ్య. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వర్కింగ్ ప్రసిడెంట్ భాస్కర్ రామకృష్ణ, విద్యార్థుల తల్లదండ్రులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలి : మల్లన్న గుడికి భారీ విరాళం అందించిన దాతలు



చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూన్ 13) : ఆలయాల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని చేవెళ్ల పీఏసీఎస్ చైర్మెన్ దేవర సమతావెంకట్‌రెడ్డి, చేవెళ్ల మాజీ సర్పంచ్ బండారి శైలజాఆగిరెడ్డిలు అన్నారు. చేవెళ్లలో నూతనంగా నిర్మిస్తున్న మల్లన్నగుడి నిర్మాణానికి చేవెళ్ల పీఏసీఎస్ చైర్మెన్ దేవర సమతావెంకట్‌రెడ్డి, చేవెళ్ల మాజీ సర్పంచ్ బండారి శైలజాఆగిరెడ్డిలు రూ.30లక్షల భారీ విరాళం ప్రకటించారు. ఆలయ నిర్మాణ పనుల కోసం ముందుగా రూ.9లక్షలు నగదు అందజేశారు. శుక్రవారం మిగిత రూ.21లక్షలు చెక్కు రూపంలో ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... ఆలయ నిర్మాణంలో అందరి భాగస్వామ్యం ఉండాలని, చేవెళ్లలో నిర్మిస్తున్న మల్లన్న గుడి నిర్మాణంలో తాము భాగస్వామ్యం కావడం పూర్వజన్మసుకృతమన్నారు. మల్లన్న స్వామి గుడి నిర్మాణానికి దాతలు ముందుకు రావాలని సూచించారు. పీఏసీఎస్ చైర్మెన్ దేవర సమతావెంకట్‌రెడ్డి, చేవెళ్ల మాజీ సర్పంచ్ బండారి శైలజాఆగిరెడ్డిలకు మల్లన్న స్వామి ఆశీస్సులు ఉండాలని ఆలయ కమిటీ సభ్యులు వేడుకున్నారు. అనంతరం పీఏసీఎస్ చైర్మెన్ దేవర సమతావెంకట్‌రెడ్డి, చేవెళ్ల మాజీ సర్పంచ్ బండారి శైలజాఆగిరెడ్డిలను ఆలయ కమిటీ సభ్యులు శాలువతో సన్మానించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ యూత్ అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మంచి పుస్తకం మంచి స్నేహితుడితో సమానం

### షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (జూన్ 13): మంచి పుస్తకం మంచి స్నేహితునితో సమానమని, పుస్తకాల పఠనం ద్వారా కొత్త ఆలోచనలు రావడం అవి సమాజ అభివృద్ధికి తొడ్పడేలా చేయడం జరుగుతుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రు.25 వేల విలువగల పుస్తకాలను ఆయన షాద్‌నగర్ గ్రేడ్ వన్ గ్రంథాలయానికి అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పుస్తకాలు చదువుకుని ప్రపంచ చరిత్రలో గొప్పవారిగా ముద్రవేసుకున్న వారు ఎంతో మంది ఉన్నారన్నారు. పుస్తక పఠనం ద్వారా సామాజిక, ఆర్థిక, రాజకీయ చైతన్యం పెరగడంతో పాటు సమాజం పట్ల మనం నిర్వహించే బాధ్యత తెలుస్తుందన్నారు. నేటి యువత స్మార్ట్ ఫోన్ మత్తులో పడి పుస్తక పఠనాన్ని చాలా వరకు పక్కకు పెట్టారని, పుస్తకాలు చదవడం ద్వారా మానసిక ఒత్తిడి తగ్గుతుందని కొన్ని పరిశోదనలు తేల్చాయన్నారు. పుస్తకాలు చదివే వారి ఆలోచనా విదానం వేరేలా ఉంటుందని, సమాజం పట్ల వారు వ్యవహరించే తీరు అందరినీ ఆకట్టుకునేలా ఉంటుందన్నారు. మంచి ఆలోచన, చురుకైన జ్ఞాపకశక్తి కోరుకునే వారు ప్రతిరోజు పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలన్నారు. అదేవిదంగా గ్రంథాలయాలు విద్యా బాండాగారాలని, గడచిన చరిత్ర, నవసమాజ నిర్మాణానికి కేంద్రాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ మహ్మద్ అలీఖాన్ బాబర్, కాంగ్రెస్ పట్టణ పార్టీ అద్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, రాష్ట్ర గిరిజన విభాగం కోఆర్డినేటర్ రఘునాయక్, నాయకులు అగ్గనూరి భస్వం, గ్రంథాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రిని సన్మానించిన మాజీ ఎమ్మెల్యే



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (జూన్ 13): నూతనంగా తెలంగాణ రాష్ట్ర కేబినెట్‌లో చోటు దక్కించుకున్న మంత్రి వాకిటి శ్రీహరిని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి కలిసి ఘనంగా సత్కరించారు. శుక్రవారం మంత్రి వాకిటి శ్రీహరి నివాసంలో షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, కొత్తూరు మాజీ ఎంపిపి శివశంకర్ గౌడ్‌లు కలసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ నూతన మంత్రివర్గంలో క్రీడా, యువజన, మత్స్య, పశుసంవర్ధక, డైరీ శాఖలు కేటాయించడం హర్షించదగ్గ విషయని అన్నారు. 30 ఏళ్లుగా కాంగ్రె స్ పార్టీని నమ్ముకుని సేవలందించిన వాకిటి శ్రీహకి మంత్రి పదవి రావడం పట్ల ప్రజలంతా సంతోషంగా ఉందన్నారు. ముదిరాజ్ బిడ్డగా పార్టీకి సేవలందించిన ఒదుకుగాను సామాజిక న్యాయం దక్కిందని, సీఎం రేవంత్ రెడ్డి సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తున్నారని అన్నారు. మంత్రిని కలిసిన వారిలో మాజీ ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి శ్రీధర్ గౌడ్ లు ఉన్నారు.

## బస్సుల చార్జీల పెంపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి



చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూన్ 13) : బస్సుల చార్జీల పెంపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఏబీవీపీ శంషాబాద్ విభాగ్ ఎస్ఎఫ్ఎస్ కన్వీనర్ కావలి శివ అన్నారు. బుధవారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.... బస్సు చార్జీలు పెంచడంతో ప్రజలు, విద్యార్థులపై పెనుభారం పెరుగుతుందన్నారు. బస్సు చార్జీల పెంపుతో పేద విద్యార్థులు చదువుకు దూర మవుతున్నారన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు ఇచ్చిన హామీలో భాగంగా విద్యార్థులకు ఉచిత బస్సు ప్రయాణం ఇంటర్ రూ.25వేలు, డిగ్రీ విద్యార్థులకు రూ.50వేలు, పీజీ పూర్తి చేసిన విద్యార్థులకు రూ.1లక్ష50వేలు విద్యార్థులకు స్కూటీలు అందజేస్తామని హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించి బస్సులను పెంచక విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తూ బస్సు చార్జీలు పెంచి విద్యార్థులపై రేవంత్‌రెడ్డి సర్కార్ ఆర్థిక భారాన్ని మోపుతుందని మండిపడ్డారు. వెంటనే పెంచిన బస్సు చార్జీలు తగ్గించాలని డిమాండ్ చేశారు.

# ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో చూపేది కొండంత.. ఇచ్చేది గోరంత

## ★ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత లోపించిందని బిఆర్ఎస్ నేతల మండిపాటు



కద్తాల్, మేజర్‌న్యూస్ (జూన్ 13): కద్తాల్ మండలంలోని 24 గ్రామపంచాయతిలో రాష్ట్ర ప్రభుత్వం మంజూరుచేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత లోపించి కాంగ్రెస్ కార్యకర్తలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నట్లు బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కంబాలపరమేష్ ఆరోపించారు. ఇండ్ల మంజూరులో చూపేది కొండంత, ఇచ్చేది మాత్రం గోరంత అన్న చందంగా చరికొండ గ్రామపంచాయతిలో ఇందిరమ్మ ఇండ్లకు మొదట 950 దరకాస్తులు తీసుకోగా వివిధ కారణాలవల్ల ఆ సంఖ్యను 450 కి తగ్గించారని, మళ్లీ 450ని సైతం 280కి తగ్గించి మరో లిస్టు తయారు చేసినప్పటికి దానిని 208 తగ్గించడం జరిగిందని, అనంతరం 208ని 60 గా చేసి మరొక లిస్టును తయారు చేసి ఈ లబ్ధిదారుల లిస్టును కాస్త 21మంది లబ్ధిదారులకు ఫైనల్ లిస్టులో అర్హులుగా పేర్కొంటూ ప్రొసీడింగ్స్ ఇవ్వడం ఎంతవరకు సమంజసమన్నారు. ఈ మేరకు కద్తాల్ మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ గంప వెంకటేష్, బిఆర్ఎస్ నాయకులు, పలువురు మాజీ ప్రజాప్రతినిధులతో కలిసి బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కంబాల పరమేష్ శుక్రవారం చరికొండ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికను పరిశీలించి మాట్లాడుతూ కద్తాల మండలంలో 24 గ్రామపంచాయతీలలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో చూపింది కొండంత ఇచ్చింది గోరంత లా ఉందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఇందిరమ్మ ఇండ్లు అనే కొత్త నాటకానికి తెర లేపినట్లు దుయ్యబట్టారు. మొదట విడతలో లక్ష రూపాయలు మంజూరు కాగితాలు ఇచ్చి బేస్‌మెంట్ కట్టిన తర్వాత లబ్ధిదారులకు లక్ష రూపాయలు మంజూరు చేస్తామని ఆంక్షలు పెట్టడం ఇందుకు నిదర్శనమని పరమేష్ పేర్కొన్నారు.గత 18 నెలల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీలలో ఏ ఒక్క గ్యారెంటీ కూడా పూర్తిగా అమలు చేయలేదని మండిపడ్డారు.ఇకనైనా కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధపు హామీలను మానుకొని ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పారదర్శకంగా చేపట్టాలని బిఆర్ఎస్ డిమాండ్ చేస్తున్నట్లు పరమేష్ వివరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, ఆ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు ఇంటింట వెలుగు

- ఇందిరమ్మ రాజ్యంతోనే అభివృద్ధి సాధ్యం
- శ్రీరంగాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ
- షాద్‌నగర్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సయ్యద్ షాధిక్



కొందుర్గు, మేజర్ న్యూస్ ( జూన్ 13 ) : ఇందిరమ్మ రాజ్యంతోనే అభివృద్ధి సాధ్యం అవుతుందని షాద్‌నగర్ మాజీ మర్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సయ్యద్ షాధిక్ అన్నారు. శుక్రవారం కొందుర్గు మండల పరిధిలోని శ్రీరంగాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసి లబ్ధిదారులకు ప్రొసిడింగ్‌లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇందిరమ్మ ఇండ్లు ఇంటింట వెలుగులు నింపుతుందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక బడుగు బలహీన వర్గాల పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు. షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి దిశలో దూసుకుపోతుందని తెలిపారు. గ్రామంలో నిజమైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశారని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యంతోనే తెలంగాణ రాష్ట్రం సశ్యశ్యామలంగా మారుతుందని అన్నారు. గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు బాగస్వాములు కావాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తు ఇందిరమ్మ ఇండ్లను తీసుకవచ్చి నిరుపేదలకు సొంద ఇంటి కళలు సహకారం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీరామ్, మహేందర్‌రెడ్డి, జంగయ్య, గోపాల్‌గౌడ్, బాల్‌రాజ్, సురేష్, తదితరులు పాల్గోన్నారు.

# బీసిల చైతన్యమే లక్ష్యంగా గ్రామస్థాయిలో మహిళా కమిటీలు

## – జాతీయ బీసిసేన అధ్యక్షులు బర్క కృష్ణ



నందిగామ, మేజర్‌న్యూస్ (జూన్ 13): బీసిలను చైతన్యం చేసి రాజ్యాధికారమే లక్ష్యంగా గ్రామస్థాయిలో బీసి సేన మహిళా కమిటీలను ఏర్పాటుచేస్తున్నట్లు జాతీయ బీసి సేన అధ్యక్షులు బర్క కృష్ణ వెల్లడించారు. మహిళాచైతన్యంతోనే సమాజంలో మార్పు వస్తుందని, బిసిల్లోని మహిళలను సంఘటితం గావించి రాజ్యాధికారం దిశగా అడుగులు వేస్తున్నట్లు ఆయన వివరించారు. నందిగామ మండలం అప్పారెడ్డిగూడలో శుక్రవారం బీసిసేన నందిగామ మండల అధ్యక్షురాలు గంగిశెట్టి జ్యోతి కుమార్ మహిళా గ్రామకమిటి ఎన్నికను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జాతీయ బీసి సేన అధ్యక్షులు బర్క కృష్ణ ముఖ్య అతిధిగా హాజరై కమిటి ఎన్నికను పర్యవేక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలు అన్ని రంగాలలో రాణించాలని, సమాజ సేవలో ముందుండాలని సూచించారు. రాజకీయ రంగంలో ప్రతి ఒక్కరు చైతన్య వంతులై బీసీల హక్కుల కొరకు పోరాడాలని పిలుపునిచ్చారు. అనంతరం నిర్వహించిన నూతన కమిటీ అధ్యక్షురాలుగా నాగుల గౌతమి, ఉపాధ్యక్షురాలిగా వడ్ల నిర్మలమ్మ, ప్రధాన కార్యదర్శిగా సరిత ముదిరాజ్, కార్యదర్శిగా మేదరి భాగ్యలక్ష్మి, కోశాధికారిగా కమ్మరి సంగీత లను ఎన్నుకొవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన గ్రామకమిటిని బర్క కృష్ణ అభినందించి ధృవీకరణ పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బీసిసేన జిల్లా ప్రధాన కార్యదర్శి జువ్వ సుధాకర్, జిల్లా కన్వీనర్ సదర్ శ్రీనివాస్, షాద్‌నగర్ నియోజకవర్గ అధ్యక్షులు కత్తి చంద్రశేఖరప్ప, నియోజకవర్గ మహిళా కమిటీ అధ్యక్షురాలు భాష వరలక్ష్మి, అసెంబ్లీ కార్యదర్శి శారద, చంద్రశేఖర్ ఫరూక్‌నగర్ మండల అధ్యక్షులు మేకల వెంకటేష్ , మండల అధ్యక్షురాలు జక్కుల జలజ, ఉపాధ్యక్షురాలు స్రవంతి రాజ్, జిల్లేడు చౌదర్‌గూడ మండల అధ్యక్షురాలు జయ శ్రీకాంత్, మున్సిపల్ అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# విజయడైరీ జిల్లా డిప్యూటీ డైరెక్టర్‌కు రైతుల శుభాకాంక్షలు



కేశంపేట, మేజర్‌న్యూస్ (జూన్ 13): విజయడైరీ రంగారెడ్డి జిల్లా డిప్యూటీ డైరెక్టర్‌గా నూతనంగా భాధ్యతలు స్వీరించిన మోహన్‌మురళిని శుక్రవారం కేశంపేట బిఎంసియు అధ్యక్షుడు పిల్లి అమరేష్‌తో పాటు రైతులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మోహన్‌మురళి మాట్లాడుతూ రైతుల నుంచి స్వచ్ఛమైన పాలను సేకరించి విజయడైరీ మరింత అభివృద్ధి సాధించేందుకు దోహదపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డైరీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# వందరోజుల కార్యక్రమంలో 12వ రోజునా డెంగ్యూ జ్వరం అవగాహన కార్యక్రమం




బాలాపూర్ మేజర్ న్యూస్(జూన్ 13): వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని డెంగ్యూ జ్వరాల గురించి అవగాహన కల్పించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వంద రోజుల ప్రణాళికలో భాగంగా శుక్రవారం నాడు బడంగ్ పేట్ మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ సరస్వతి ఆధ్వర్యంలో 12వ రోజునా డెంగ్యూ జ్వరం కార్యక్రమం నిర్వహించారు. అల్మాస్గూడ మల్లాపూర్ లోని మలేరియా డెంగ్యూలపై బడంగ్ పేట్ కమిషనర్ మాట్లాడుతూ... డెంగ్యూ జ్వరం అనేది బాధాకరమైన బలహీనపరిచే దోమల ద్వారా సంక్రమించే వ్యాధి అని అన్నారు. రెండోసారి డెంగ్యూ వైరస్ వ్యక్తులు తీవ్రమైన వ్యాధిని అభివృద్ధి చేసే ప్రమాదం చాలా తక్కువ ఉందని డెంగ్యూ జ్వరం యొక్క లక్షణాలు అధిక జ్వరం దద్దుర్లు తలనొప్పి కండరాలు కీళ్ల నొప్పులు కొన్ని తీవ్రమైన కేసులు షాక్కుకు దారితీస్తాయని పేర్కొన్నారు. ఇది ప్రాణాంతకమైన వ్యాధి అని అవగాహన కాలనీ వాసులకు కల్పించారు. అలాగే బడంగ్ పేట్ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ తో సమావేశం నిర్వహించి వీధి విక్రేతల సాధారణ కొత్త స్వయం సహాయక సంఘాల ఏర్పాటు గురించి మాట్లాడారు... ఈ కార్యక్రమంలో ఏఎంసీ శ్యాంసుందర్, డిఇ వెంకన్న, ఆర్ వో వేణుగోపాల్ రెడ్డి, మేనేజర్ నాగేశ్వరరావు, శానిటేషన్ ఇన్స్పెక్టర్ వంకాయల యాదగిరి, శంకర్, మౌనిక, వార్డు ఆఫీసర్లు, శానిటేషన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కస్లాబాధ్‌లో పాఠశాలలో పండుగ వాతావరణం

## - కోలాహలంగా విద్యార్థుల సంబురాలు




జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( జూన్:13): కస్లా బాద్ లో పాఠశాలల పునః ప్రారంభం శుక్రవారం నాడు జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు చేతుల మీదుగా పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు భాస్కర్. శ్రీవాణి. మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సక్కమ్మ. మాజీ ఉప సర్పంచ్ ధీమా రాజేష్. మాజీ సర్పంచ్ గోపాల్. పాపయ్య. దిమ మల్లేష్. రమంజాం. ఏ పి ఎం. నర్సింలు. మల్లేశ్. అంజన్ రెడ్డి. విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వైకల్యం కలిగిన వారిని గుర్తించి శస్త్ర చికిత్సలు చేయించాలి...

## జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**వికారాబాద్ జిల్లా,మేజర్ న్యూస్ (జూన్ 13):** వైకల్యం కలిగిన వారిని గుర్తించి శస్త్ర చికిత్సలు చేయించినట్లయితే గౌరవప్రదమైన జీవితాన్ని ఇచ్చిన వారమవుతామని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. శుక్రవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భవనంలో ఆకర్ ఆశ చారిటేబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వికారాబాద్, పూడూర్ మండలాలకు చెందిన వైద్య అధికారులు, ఐసిడిఎస్ సిడిపివోలు, సూపర్వైజర్లు, ఏఎన్ఎం, ఆశ వర్కర్లకు ముందస్తు వైకల్య పరీక్షలు నిర్వహించడంపై అవగాహన గావించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ... గ్రామాల్లో పుట్టుకతోనే కాకుండా ఇతరత్రా కారణాలవల్ల వైకల్యం పొందిన వారిని గుర్తించి శస్త్ర చికిత్సలు చేయించడానికి ప్రత్యేక చొరవ చూపాలని అన్నారు. వైకల్యం కలిగిన వారిని గుర్తించి ఉచిత శస్త్ర చికిత్సలు చేయించడం మనం అందరము అదృష్టంగా భావించాలని తెలిపారు. శస్త్ర చికిత్సల సందర్భంలో ఉచిత భోజన, రవాణా సౌకర్యం కల్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు. చికిత్సలు చేసేందుకు వీలుగా గ్రామాల్లో ప్రత్యేక శిభిరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని వీటిని సద్వినియోగం చేసుకునే విధంగా వివిధ శాఖలకు సంబంధించిన సిబ్బంది సమాచారాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని తెలిపారు. వైకల్యం ఉన్నవారికి శస్త్ర చికిత్సలతో పాటు ప్లాస్టిక్ సర్జరీ లు కూడా ఉచితంగా చేయడానికి ముందుకు వచ్చిన ఆకర్ ఆశ చారిటేబుల్ ట్రస్ట్‌ను ఆయన అభినందించారు.



ఈ అవగాహన కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటరవణ, డిప్యూటీ డిఎంహెచ్ఓ ప్రవీణ్, వైద్యాధికారులు శాలిని, నిఖిల్, మహమ్మద్, సౌమ్య, కృప, దేవిక లు పాల్గొన్నారు.

## చదువుతోనే విద్యార్థులకు

# ఉజ్వల భవిష్యత్తు

### మాజీ జడ్పిటీసీ తాండ్ర విశాల శ్రావణ్‌రెడ్డి



కేశంపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను పంపిణి చేస్తున్న మాజీ జడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్‌రెడ్డి, ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు

**కేశంపేట, మేజర్‌న్యూస్ (జూన్ 13):** చదువుతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని కేశంపేట మాజీ జడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమంలో ఆమె పాల్గొని విద్యార్థులతో అక్షరాభ్యాసం చేయించారు. గ్రామీణ ప్రాంతాల్లోని తల్లిదండ్రులు తమ పిల్లలను తప్పని సరిగా ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి చదువు చెప్పించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నత చదువులు చదివిన వారే ఉపాధ్యాయులుగా పనిచేస్తారని, వారు పిల్లలలకు ఉత్తమమైన విద్యతో పాటు క్రమశిక్షణను నేర్పిస్తారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ప్రవేటు పాఠశాలల కన్నా మెరుగ్గా విద్య నేర్పడమే కాకుండా ఉచితంగా భోజనం, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫామ్స్‌ను అందజేస్తారన్నారు. అనంతరం పాఠవాల ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫామ్స్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ చంద్రశేఖర్, ఇంచార్జ్ ఎంపిడిఓ కిష్టయ్య, ప్రధానోపాధ్యాయులు విద్యావతి, సత్యనారాయణ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ దివ్యసింగ్, పంచాయితి కార్యదర్శి విద్యావతి, మాజీ సర్పంచ్‌లు శ్రీధర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, నాయకులు అనసూయమ్మ, కరుణాకర్‌రెడ్డిలతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## భూ భారతి రెవెన్యూ సదస్సుల ద్వారా

# రైతుల సమస్యలకు పరిష్కారం

### టీపీసీసీ ప్రధానకార్యదర్శి ఏనుగు జంగారెడ్డి



ఆర్డీవో ద్వారా దరఖాస్తు అందిస్తున్న రైతులు

**కందుకూరు, మేజర్ న్యూస్ (జూన్ 13):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి సదస్సుల ద్వారా రైతుల సమస్యలు పరిష్కారం అవుతాయని తెలంగాణ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి ఏనుగు జంగారెడ్డి అన్నారు. శుక్రవారం కందుకూరు మండలంలోని కొత్తూర్‌లో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో మహేశ్వరం మార్కెట్ కమిటీ చైర్మన్ సబావత్ కృష్ణనాయక్, నాయకులతో కలిసి పాల్గొన్నారు.రెవెన్యూ సదస్సును కందుకూరు ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ...

భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపె ట్టిన భూ భారతి చట్టంతో రైతులకు మేలు జరు గుతుందన్నారు. భూ రికార్డులలో పేరు తప్పులు, విస్తీర్ణం హెచ్చు తగ్గులు, వారసత్వ భూములు, భూ స్వభావం తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూములు, సర్వే నంబర్ మిసింగ్,పట్టా పాస్‌బుక్ లేకపోవడం, ప్రభుత్వ భూములను నవీనకరించడం, సాదాబైనామ కేసులు తదితర భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు సదస్సులో స్వీకరించి పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు.

కార్యక్రమంలో తాహసీల్దార్ కె.గోపాల్, సీనియర్ అస్టిస్టెంట్ సురేందర్, ఆర్.ఐ శ్రీకాంత్, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ కప్పాటి పాండు రంగారెడ్డి, నాయకులు అందుగుల సత్యనారాయణ, సరికొండ పాండు,జగన్, యూత్ అధ్యక్షులు సౌడపు వెంకటేష్ గౌడ్,బుక్క పాండురంగారెడ్డి, వెంకటేష్, ఏకుల మహేందర్, గ్రామశాఖ అధ్యక్షులు పెరుమల్ల శేఖర్, మీగడ యాదగిరి, అందుగుల శంగర్,మీగడ దేవేందర్, రవిందర్, బెంజిమన్, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఇందిర మ్మ ఇండ్లు త్వరగా పూర్తి చేయాలి : విపి గౌతమ్

**మహేశ్వరం,మేజర్‌న్యూస్(జూన్13):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్లను త్వరగా పూర్తి చేయాలని హౌసింగ్ కార్యదర్శి విపి గౌతమ్ అన్నారు. శుక్రవారం తుక్కుగూడ పురపాలక సంఘం రావిర్యాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ దశను ఆకస్మికంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ వాణి, హౌసింగ్ బోర్డు డిఈ బిక్కు నాయక్, ఏఈ.వెంకటేశ్వర్ రావు, మేనేజర్ సౌమిక్ కుమార్ ,ఆర్ఐ మల్లేష్, వార్డు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



రావిర్యాలలో ఇందిరమ్మ ఇండ్లను పరిశీలిస్తున్న విపి గౌతమ్

# గిన్నిస్ వరల్డ్ రికార్డ్ గ్రహీత...

### శోభన్ బాబు మనువడు డా. సురక్షిత్‌కి సత్కారం



**మేడిపల్లి మేజర్ న్యూస్ జూన్ 13 :** ఆంధ్రుల అందాల నటుడు శోభన్ బాబు మనువడు డా. సురక్షిత్ బత్తినకి శోభన్ బాబు అభిమానులు ఘనంగా సన్మానించారు. గైనకాలజీలో వైద్య విధులు నిర్వర్తిస్తూ అరుదైన శస్త్ర చికిత్స చేసి భారీ సిస్ట్ ఉన్న గర్భాశయాన్ని తొలగించి వైద్యరంగంలో తనదైన శైలీలో అద్భుతం సృష్టించిన డా. సురక్షిత్ ఇటివల దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించి గిన్నిస్ వరల్డ్ రికార్డ్‌ను సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా పీర్జాదిగూడ కార్పొరేషన్ మేడిపల్లి శోభన్ బాబు సేవ సమితి అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ కుతాడి నర్సింహా బృందం చెన్నైలో ఆయన నివాసంలో కలసి సత్కారించారు. అనంతరం శోభన్ బాబు కుటుంబ సభ్యులను కలసి అభిమాన నటుడికి ఆయనకు ఉన్న ఆత్మీయతను గుర్తుచేసుకున్నారు. తన కుటుంబ సభ్యులను సినిమా ఇండస్ట్రీకి దూరంగా ఉంచాలని భావించిన కాని సురక్షిత్ తాతకు తగ్గ మనువడిగా వైద్య వృత్తిలో 'ట్రూ 3డీ ల్యాపరోస్కోపిక్' ద్వారా4.5 కిలోల గర్భాశయాన్ని తోలగించి గిన్నిస్ వరల్డ్ రికార్డ్ను సాధించడం పట్ల కూతాడి నర్సింహా ఆనందం వ్యక్తం చేశారు. చెన్నై వెళ్లిన వారిలో తునికి వెంకట్ రావు, శోభన్ బాబు సేవా సమితి ప్రతినిధులు, తదితరులు ఉన్నారు.

# బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ అభివృద్ధి, సమస్యల పరిష్కారానికి నిధులు మంజూరు చేయండి

## జోనల్ కమీషనర్ హేమంత్ కేశవ్ పాటిల్‌కు కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి వినతి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః నగర శివారు ప్రాంతమైన బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ అభివృద్ధికి, కాలనీలలో సమస్యల పరిష్కారానికి కావాల్సిన నిధులను మంజూరు చేయాలని కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి కోరారు. ఈ మేరకు ఎల్బీనగర్ జోనల్ కమీషనర్ హేమంత్ కేశవ్ పాటిల్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. డివిజన్ పరిధిలోని టీచర్స్ కాలనీ ఫేస్ – 2 లో నూతన ఓపెన్ జిమ్ పరికరాలను, పిల్లల ఆట పరికరాలను ఏర్పాటు చేయాలని, రంగారెడ్డి కాలనీలో నూతన రోడ్ల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని, సాహెబ్‌నగర్ శ్మశాన వాటికలో వీధి దీపాలు, ప్రహారీగోడ, నూతన రంగులతో అభివృద్ధి చేయాలని, బృందావన్ మెడోస్ కాలనీ, శ్రీ శ్రీనివాస కాలనీ, సౌభాగ్యనగర్ కాలనీ, జక్కిడి కాలనీలో నూతన రోడ్లు, వీధి దీపాలు, భూగర్భ డ్రైనేజీ పైప్ లైన్ నిర్మించాలని, బృందావన్ మెడోస్, మైల్ స్టోన్ డెవలపర్స్ కాలనీ లో ఓపెన్‌జిమ్ పరికరాలను, ఎన్జీఓస్‌కాలనీ, సచివాలయనగర్ కాలనీలో జరుగుతున్న ఉమెన్స్ థీమ్ పార్క్‌లో ఓపెన్‌జిమ్ పరికరాలను, పిల్లల ఆట పరికరాలు ఏర్పాటు చేయాలని, ప్రహారీగోడ, ఫెన్సింగ్ మరమ్మతులు, ఓపెన్‌నాలా నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయాలని కోరారు. సచివాలయనగర్ లో నూతన రోడ్లు ఏర్పాటు చేయాలని, లుమిని ఎలైట్స్, మారుతినగర్, పివిఆర్ కాలనీ, విజయ్‌నగర్, బృందావన్‌మెడోస్ కాలనీ, గాయత్రినగర్ బ్యాంక్ కాలనీ, శ్రీ గాయత్రినగర్, మహాలక్ష్మినగర్, గాయత్రినగర్ బ్యాంక్ కాలనీ ఫేస్ 4, భావాని ఎన్‌క్లేవ్, కాలనీలలో పార్కు స్థలాలకు ప్రహారీగోడలు నిర్మించాలని, ఆఫీసర్స్ కాలనీలోని శ్రీ ఎల్లమ్మ తల్లి దేవాలయం నుంచి సామ నగర్ మెయిన్ రోడ్డు వరకు నూతన రోడ్డు నిర్మాణం కొరకు నిదులు మంజూరు యచేయాలని జోనల్ కమీషనర్‌కు ఇచ్చిన వినతి పత్రంలో కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పేర్కొన్నారు.

# ఎస్సీ–ఎస్టీ పెండింగ్ కేసులను సత్వరమే పరిష్కరించాలి : కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య






సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ జిల్లాలోని ఏస్సీ,ఏస్టీల అట్రాసిటీ,ల్యాండ్ సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఏస్సీ,ఏస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య పోలీసు,రెవెన్యూ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఏస్సీ,ఏస్టీ అట్రాసిటీ,భూ సమస్యలపై ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషన్ సభ్యులతోపాటు చైర్మన్ బక్కి వెంకటయ్య పాల్గొని అట్రాసిటీ,ల్యాండ్ సమస్యలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏస్సీ,ఏస్టీ కేసులపై నిర్లక్ష్యం చేస్తే కమిషన్ చర్యలు తీసుకుంటుందని,ప్రతి మూడు నెలలకు ఒకసారి డి.ఎం.సి.,ప్రతినెల సివిల్ రైట్స్ డేను నిర్వహించి చట్టాలపై,ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించి,తగిన ముందస్తు ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలన్నారు. జిల్లాలోని అట్రాసిటీ కేసుల నష్ట పరిహారం చెల్లించుటకు సిద్ధంగా ఉందని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి నిధుల మంజూరుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. పోలీసుల డివిజన్ల పరిధిలో 2022- 2025 వరకు ఇప్పటివరకు ఇప్పటివరకు 571 కేసులు నమోదు కాగా,వాటిలో 135 ఇన్వేస్టిగేషన్ దశలో ఉన్నాయని,మరో 15 కేసులు ఛార్జ్‌షీట్ కేసులు ఉన్నాయన్నారు. కేసుల పరిష్కారంకోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని,మిగిలిన వివిధ అంశాలకు సంబంధించిన కేసులు పరిష్కారం చేయడం జరిగిందన్నారు. ఇప్పటివరకు అట్రాసిటీ కేసుల్లో 210 కేసులకుగాను ఇప్పటివరకు రెండు కోట్ల 47 లక్షలవరకు నష్ట పరిహారం అందించడం జరిగిందని,మిగిలిన 343 కేసులకు నష్ట పరిహారం అందించడం జరుగుతుందన్నారు. ఏస్సీ,ఏస్టీల భూ సమస్యలకు సంబంధించిన కేసులను పరిశీలించి సత్వర న్యాయం జరిగేలా తగిన చర్యలు తీసుకోవాలని,లేని యెడల కమీషన్ చర్యలు సిఫారసు చేస్తుందన్నారు. ఏస్సీ,ఏస్టీ కుల సంఘాలు,సభ్యులు,పలు సమస్యలను కమీషన్‌కుఇ వివరించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ ముకుందరెడ్డి,డి.సి.పి. శ్వేత,కమీషన్ సభ్యులు జిల్లా శంకర్,కురసం జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు,బి. రాంప్రసాద్,రాజు వస్తాద్, బి. ఏల్లేష్, డి. సుదర్శన్‌బాబు, ఇటిక గోపి,బి.వేంకటేశ్వర్‌రావు,ఏన్జీవో పుల కల్పన,సోషల్ వెల్ఫేర ఉప సంచాలకులు యు. ప్రవీణ్‌కుమార్‌రెడ్డి,హైదరాబాద్ డివిజన్ ఆర్డీవో కె. రామకృష్ణ, సికింద్రాబాద్ డివిజన్ ఆర్డీవో పి. సాయిరాం,జిల్లాకు చెందిన వివిధ శాఖల సంక్షేమ అధికారులు,ఆర్. కోటాజీ,డా. రమేష్‌తోపాటు అన్ని డివిజన్ల అదనపు పోలీస్ కమీషనర్లు,హైదరాబాద్ డివిజన్ ఏ.ఓ. శ్రీదేవితోపాటు పలువురు తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ నాయకుతో కలిసి అయ్యప్ప స్వామి ఆలయంలో పూజలు నిర్వహించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్



సోమాజిగూడ/మేజర్ న్యూస్:ఇటీవల మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ సోమా జిగూడ లోని అయ్యప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన అభివృాద్ధి చూసి ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధినేత సోనియా గాంధీ, రాహుల్ గాంధీ లు , పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే లు తనపై నమ్మకం ఉంచి తనకు మంత్రి పదవి ఇవ్వడం తనకు ఎంతో సంతోషంగా ఉందని, తనకు పదవి వచ్చేందుకు కృాషి చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలువుతున్నానని అన్నారు. ప్రజల కు సేవ చేసేందుకు ఈ పదవి తనకు ఎంతో దోహద పడుతుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో సోమాజిగూడ డివిజన్ అధ్యక్షుడు నరికెల నరేష్, సీనియర్ నాయకులు బేగంపేట రమేష్ , దినేష్ , మనోహర్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

# ఆలయాలకు...బోనాల నిధులు మంజూరుకు కృషి : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: బోనాలు ఉత్సవాలు వురస్కరించుకుని నియోజకవర్గంలోని ఆలయాలకు నిధులు మంజూరుకు కృాషి చేస్తానని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆషాడమాసం బోనాల సందర్భంగా ఆలయాలకు ప్రత్యేక నిధులు ఇప్పించాలని మల్కాజిగిరి నియోజకవర్గంలోని వివిధ ఆలయ కమిటీల సభ్యులు శుక్రవారం ఎమ్మెల్యేను ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసి వినతి పత్రాలను అందజేశారు. దీనికి ఎమ్మెల్యే, సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులకు తెలియజేసి నిధులు మంజూరు అయ్యేందుకు కృాషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బద్దం పరశురాంరెడ్డి, జేఏసీ వెంకన్న, శ్రీనివాస్ రెడ్డి, ఫరీద్, జెకె సాయి గౌడ్, బాలకృాష్ణ, శంకర్, శ్రీనివాస్, గణేష్, వినీత్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు

## మండల విద్యాధికారి కస్నా నాయక్



మహేశ్వరం,మేజర్‌న్యూస్(జూన్13): ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలు ఏర్పాటు చేశామని మండల విద్యాధికారి కస్నా నాయక్ అన్నారు.శుక్రవారం మండలంలోని తుమ్మలూర్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో వివిధ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో పాఠశాల ఏర్పాటు చేసుకున్న డిజిటల్ ల్యాబ్, ప్రత్యేక లైబ్రరీని, వాటర్ ఫిల్టర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ.. తుమ్మలూరు ప్రభుత్వ పాఠశాలకి ప్రత్యేక గుర్తింపు ఉందని, ఇక్కడ విద్యార్థులకి అవసరమైన అన్ని సదుపాయలు సమాకుర్చుకుంటూ ఉత్తమంగా నిలుస్తున్నారు.ఆమెజాన్, వేదాంషి ఫౌండేషన్ లాంటి స్వచ్ఛంద సంస్థల సహకారంతో విద్యార్థులకి అవసమైనా అన్ని మౌలిక వసతులు సమాకుర్చుకుంటున్నారని, ప్రయివేట్ పాఠశాలకన్నా దీటుగా నాణ్యమైన విద్యని ఈ పాఠశాలలో అందిస్తున్నారని, గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు.అంగన్వాడీ టీచర్స్ అమృత తేజ వారి విద్యార్థులతో కలిసి ఈ అక్షరాభ్యాసంలో పాల్గొనటం జరిగింది. పాఠశాల విద్యార్థులకి ఎంఈవో కస్నా నాయక్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు చంద్రమౌళి, రవిప్రకాష్ కలిసి బుక్స్, యూనిఫామ్స్‌ని అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లితండ్రులు, పూర్వ విద్యార్తులు కటికలయాదగిరి, శ్రీను, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# పలు కాలనీవాసులకు రోడ్లపై చెత్త వేయడం హానికరమని అవగాహన కార్యక్రమం






బాలాపూర్ మేజర్ న్యూస్(జూన్ 13): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వందరోజుల కార్యాచరణ ప్రణాళిక భాగంగా పలు కాలనీలో కాలనీవాసులకు రోడ్లపై చెత్త వెయ్యడం ఎంతో హానికరమని అవగాహన కార్యక్రమం నిర్వహించారు.మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 44వ వార్డు సర్వోదయ నగర్ కాలనీవాసులకు తడి చెత్త పొడి చెత్త హానికరమైన చెత్తను రోడ్డుపై వేయకుండా ఇంటింటికి చెత్త సేకరణ ఆటోలకు వేరు వేరు చేసి ఇవ్వాలని అవగాహన కల్పించడం జరిగిందని నగరపాలక కమిషనర్ జ్ఞానేశ్వర్ తెలిపారు. అదేవిధంగా హోమ్ కంపోస్ట్ తయారీ గురించి వివరించడం జరిగిందని అన్నారు. అనంతరం 21వ వార్డులో ఓం సాయి నగర్ ప్రాంతంలో పర్యటించి రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని అండర్ గ్రౌండ్ మురికి కాలువలో బకెట్ మిషన్ తో స్టీల్ తొలగించబడుతున్నదని అన్నారు. 32వ వార్డు అయోధ్య నగర్ కాలనీలో జెసిబి తో ఓపెన్ నాలాలో గల మట్టిని తొలగించడం జరిగిందని, 16వ వార్డు సాయి సామ్రాట్ నగర్ ప్రాంతంలో నీటి విలువ గుంతలలో ఆయిల్ బాల్స్ వేయడం పై అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ జ్ఞానేశ్వర్, ఆర్వో చంద్రశేఖర్ రెడ్డి, మేనేజర్, శానిటేషన్ ఇన్స్పెక్టర్ రమేష్, ఎం. నరసింహ, జూనియర్ అసిస్టెంట్ ఎన్విరాన్మెంట్ ఇంజనీరు, రాము, పారిశుద్ధ్య జవాన్లు, రంజిత్, కే. మహేందర్, కాలనీవాసులు కార్పొరేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భూగర్భ జలాన్ని తోడేస్తున్నారు

▶▶ జిల్లెల్ గూడ పరిధిలో అక్రమ నీటి వ్యాపారం ▶▶ మీర్ పేట్ కాలనీస్ ఫెడరేషన్ అనేకసార్లు ఉన్నతాధికారులకు ఫిర్యాదు



బాలాపూర్ మేజర్ న్యూస్(జూన్ 13): జిల్లెల్ గూడ పరిధిలోని అనేక కాలనీలలో భూగర్భ జలాన్ని తోడేస్తూ ఆ నీటిని సొమ్ము చేసుకుంటున్నారనీ అనేకసార్లు కాలనీస్ ఫెడరేషన్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత 2,3 నెలలుగా వివిధ కాలనీల వెల్ఫేర్ సొసైటీస్ మీర్ పేట్ కాలనీస్ ఫెడరేషన్ వారు కలెక్టర్ కి, ఆర్డీవో కి బాలాపూర్, సరూర్నగర్ తాసిల్దార్ లకు మీర్ పేట్ మున్సిపల్ జిల్లెలగూడలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు, వారి బంధువులు వ్యవసాయం పేరిట బోర్లు వేసి చట్టవిరుద్ధంగా భూగర్భ జలాలను తోడేస్తూ ట్యాంకర్ల ద్వారా నీటిని సొమ్ము చేసుకుంటూ అమ్ముకొని లక్షల రూపాయలు సంపాదిస్తున్నారు. జిల్లెల్ గూడ పరిధిలో అనేక కాలనీలలో బోర్లు ఎండిపోతున్నాయని, అక్రమ నీటి వ్యాపారుల పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేయడం జరిగింది. కానీ కఠినమైన చర్య తీసుకొని బోర్లు సీజ్చేసి, వారిపై చర్య తీసుకోమని అడిగితే యాక్షన్ తీసుకోక పోగా కాలనీ సొసైటీ సభ్యులపైన పోలీసులకు ఎమ్మార్వో కంప్లైంట్ చేయడం జరిగింది. ఈ చర్య అక్రమ నీటి వ్యాపారులకు ఇంకా బలాన్ని ఇచ్చింది.తద్వారా భూగర్భ జలాలు ఇంకిపోయి గాయత్రి హోమ్స్ కాలనీలోనీ రెండు సొసైటీ బోర్లు ఎండిపోయాయి.కొంతమంది ఇళ్లలోని బోర్లు కూడా ఎండిపోయాయి. గత పదిహేను రోజుల నుండి కాలనీ సొసైటీ వాటర్ రావడం లేదు.రెండు వందల కుటుంబాలు ఈ సొసైటీ వాటర్ రాకపోవడం వలన రోడ్డున పడినట్లయిందినీ అన్నారు. ఈ కాలనీ సొసైటీలు, ఫెడరేషన్ సభ్యులు అధికారులకు ఫిర్యాదు చేసినా తగిన చర్య తీసుకోక పోవడం వలన ఇటువంటి దురదృష్టకర మైన పరిస్తితి ఏర్పడుతుందన్నారు. కాలనీ వాసులు తీవ్ర నీటి కొరతను ఎదురు కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వాటర్ మాఫియా పైన చట్టపరమైన చర్యలు తీసుకొని మీర్ పేట్ మున్సిపల్ పరిధిలోని నివాస ప్రాంతాల్లో వ్యవసాయం పేరిట



బోర్లు వేసి చట్టవిరుద్ధంగా భూగర్భ జలాలను తోడేస్తూ ట్యాంకర్ల ద్వారా నీటిని అమ్ముకుంటూ సోమ్ము చేసుకుంటున్న వారిపై చర్య తీసుకొని, ఆ బోర్లను శాశ్వతంగా సీజ్ చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలను ఈ నీటి కొరత నుండి కాపాడాలని హృదయపూర్వక కోరుకుంటున్నారనీ ఫెడరేషన్ అధ్యక్షులు చంద్ర శేఖర్ రెడ్డి, కాలనీస్ ఫెడరేషన్ జనరల్ సెక్రెటరీ వంటెరు నర్సింహారెడ్డి, ఫెడరేషన్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ మల్లారెడ్డి, గాయత్రి హోమ్స్ అధ్యక్షులు పద్మాచారి పలువురు ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు.

# ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయం

★100 రోజుల ప్రణాళికలో భాగంగా మురుగు సమస్యల పరిష్కారానికి కృషి: మున్సిపల్ కమిషనర్ వెంకట్రామ్






జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 13):జల్ పల్లి పురపాలిక ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడమే ధ్యేయంగా అధికారులు, సిబ్బంది పని చేస్తున్నారని మున్సిపల్ కమిషనర్ బి వెంకట్రామ్ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 100 రోజుల ప్రణాళికలో భాగంగా జల్ పల్లి మున్సిపాలిటీ, శ్రీరామ కాలనీలో నెలకొన్న డ్రైనేజీ మురుగు సమస్యల పరిష్కారానికి కృషి చేశామన్నారు. ఈ మేరకు శుక్రవారం శ్రీరామ కాలనీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై స్థానిక కౌన్సిలర్లు కే లక్ష్మీనారాయణ, పల్లపు శంకర్ లతో కలిసి కమిషనర్ వెంకట్రామ్ కాలనీలో పర్యటించి,స్థానికంగా తలెత్తుతున్న డ్రైనేజీ సమస్యకు గల కారణాలను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేశారు. శ్రీరామ కాలనీ ప్రధాన రహదారిలో గత కొన్ని రోజులుగా డ్రైనేజీ మురికి నీరు రోడ్లపై పారి, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్న విషయంపై కమిషనర్ స్పందించి, గల్ఫర్ మెషిన్ ఏర్పాటుచేసి, సిబ్బందితో డ్రైనేజీ సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ. జల్ పల్లి మున్సిపాలిటీలో డ్రైనేజీ సమస్య ఎక్కువగా ఉందని, వాటిని పరిష్కరించేందుకు అన్ని చర్యలు చేపడుతున్నామని అన్నారు. గతంలో డ్రైనేజీ మురుగు కోసం శ్రీరామ కాలనీలో అంతర్గత డ్రైనేజీ పైప్ లైన్లు సరైన రీతిలో వెయ్యలేదని, దానికి తోడు కాలనీలో దినదినాన పెరుగుతున్న జనాభా, అలాగే పరిశ్రమల నుంచి వచ్చే వ్యర్థాలు డ్రైనేజీలో కలవడంతో ఇక్కడ మురుగు సమస్య ఎక్కువగా ఉందన్నారు. ప్రస్తుతం వర్షాకాలం కారణంగా సమస్య మరింత తీవ్రంగా ఉండే అవకాశం ఉందని, అందుకు ప్రణాళికబద్ధంగా ఇక్కడున్న జనాభాను దృష్టిలో ఉంచుకొని డ్రైనేజీ కోసం పైప్ లైన్లు పెద్దవి వేసే విధంగా చర్యలు చేపడతామన్నారు. రాబోయే రోజులలో జల్ పల్లి మున్సిపాలిటీలో డ్రైనేజీ సమస్య తలెత్తకుండా తన వంతు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. ప్రస్తుతం సిబ్బందిని ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచి సమస్యలను పరిష్కరించేలా కృషి చేస్తున్నామని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ అధికారి శ్రీనివాస్, మున్సిపల్ పారిశుద్ధ్య విభాగం సూపర్వైజర్ బి కుమార్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# మాడ్గుల ప్రాథమిక పాఠశాలలో ఘనంగా సామూహిక అక్షరాభ్యాసం




మాడ్గుల, మేజర్న్యూస్ ( జూన్ 13): మాడ్గుల మండల కేంద్రంలోని ప్రభుత్వ పాథమిక పాఠశాలలో శుక్రవారం సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జానకిరాం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి ఇంచార్జ్ మండలపరిషత్ అభివృద్ధి అధికారి వేజన్న, మండల విద్యాధికారి సర్దార్నాయక్లు ముఖ్య అతిథులుగా హాజరై చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నారులందరికి సరస్వతీ మాత అనుగ్రహం చేకూరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ప్రభాకర్రెడ్డి, అంగన్వాడీ టీచర్ చంద హైమావతి , పాఠశాల చిన్నారులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సమస్యల పరిష్కారానికి సదస్సులు దోహదం : తాసిల్దార్ సిహెచ్ లలిత



ఆమనగల్లు మేజర్ న్యూస్ (జూన్ 13) రెవెన్యూ సమస్యల పరిష్కారానికి సదస్సులు దోహదం చేస్తాయి అని తాసిల్దార్ లలిత తెలిపారు. ఎన్నో ఏళ్ళుగా రైతు లు ఎదుర్కొంటున్న తమ భూముల సమస్యలకు శాశ్విత పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన రెవెన్యూ సదస్సులను సద్వినియోగ పరుచుకోవాలని తాసిల్దార్ లలిత అన్నారు. అందులో భాగంగా శుక్రవారం మండలంలోని శెట్టిపల్లి గ్రామంలో రెవెన్యూ సదస్సును నిర్వహించడం జరిగిందని భూ సమస్యలు ఉన్నవారు రెవెన్యూ సదస్సులో అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని తాసిల్దార్ పేర్కొన్నారు. శెట్టిపల్లి గ్రామంలో సుమారు వివిధ రకాల 10 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు అన్ని అంశాలను సమగ్రంగా పరిశీలించి భూ సమస్యలను పరిష్కరిస్తామని తాసిల్దార్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో . గ్రామస్తులు, రెవెన్యూ సిబ్బంది , రైతులు తదితరులు హాజరయ్యారు.

# ప్రతి ఒక్కరు దైవచింతన అలవర్చుకోవాలి

★ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన దేప భాస్కర్ రెడ్డి దంపతులు




జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 13):ప్రతి ఒక్కరూ దైవచింతన అలవర్చుకోవాలని మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత దేప భాస్కర్ రెడ్డి అన్నారు. శ్రీ శృంగేరి శారదా పీఠం శంకరమఠంలో దేప భాస్కర్ రెడ్డి దంపతులు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామి వారి ఆశీస్సులు పొందారు. మహేశ్వరం నియోజకవర్గ ఆర్కే పురం డివిజన్ అలకాపురి కాలనీ శ్రీ శృంగేరి శారదా పీఠం వార్షికోత్సవం సందర్భంగా జరిగిన హోమంలో దేప సురేఖ భాస్కర్ రెడ్డి దంపతులు పాల్గొని, వేద పండితుల ఆశీర్వచనం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్కేపురం డివిజన్ మాజీ కార్పొరేటర్, జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ దేప భాస్కర్ రెడ్డి, తెలంగాణ యువజన కాంగ్రెస్ నేత చిలుక మధుర ఉపేందర్ రెడ్డి, ధర్మాధికారి శ్రీనివాస్ శర్మ, సుధాకర్ శర్మ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రసాయన ఎరువుల వాడకం తగ్గించాలి

–పామెనలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం



చేవెళ్ల,మేజర్న్యూస్(జూన్ 13) : రసాయన ఎరువుల వాడకం తగ్గించాలని ప్రొ.జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం అసిస్టెంట్ ప్రొ.డా.వి రమ్య, డా.వి కవితకిరణ్ అన్నారు. రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమంలో భాగంగా పామెన గ్రామంలో రైతు సదస్సు నిర్వహించి రైతులకు పలు సలహాలు, సూచనలు అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... యూరియా వాడకం తగ్గించాలని, రసాయన ఎరువులు అవసరాన్ని బట్టి వాడాలని సూచించారు. పంట మార్పిడి వల్ల నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చన్నారు. చెట్లు పెంచడం వల్ల పర్యావరణాన్ని రక్షించుకోవచ్చన్నారు. పుట్టగొడుగుల పెంపకం, ఆయిల్ ఫాం సాగు గురించి రైతులకు వివరించారు. ఈకార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొ.స్నేహలత, మండల విద్యాధికారి శంకర్లాల్, ఏఈవో బాలకోటేశ్వర్, విద్యార్థులు రాజేష్, ఆపూర్వ, కౌసల్య, గిరిబాబు తదితరులు ఉన్నారు.